


# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

Postal No: 3-78(D)-2026-2028

RNI APTEL 2013/54510

Published From : KURNOOL circulated at Nandyal,Srikakulam,VishakaPatanam,Vijayanagaram,East Godavari ,West Godavari, Krishna, Guntur,Prakasam, Nellore,Chittoor, Kurnool,Kadapa,Anantapuram, Hyderabad


ఎడిటర్ : ఎం. మహేష్ యాదవ్ | సంపుటి -14 | సంచిక - 313 | పేజీలు - 08 | వెల - 05/- | మంగళవారం 10-11-2026


నంద్యాల రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో జూనియర్ రెడ్ క్రాస్,యూత్ రెడ్ క్రాస్ నందు శిక్షణ పొందిన నంద్యాల విద్యార్థులను అభినందించిన జిల్లా కలెక్టర్ రాజ కుమారి గణియా.



## రూ.500 నోట్లను రద్దు చేయాలి..

- రూ.100, రూ.200 నోట్లను మాత్రమే చలామణిలో ఉంచాలన్న చంద్రబాబు
- స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎన్డీయే కూటమి ఓట్ల శాతం పెరిగిందని వెల్లడి
- 2024 ఎన్నికల కంటే 3.6 శాతం పెరిగి 58.9 శాతానికి చేరిందన్న సీఎం
- రాష్ట్రవ్యాప్తంగా 659 జడ్పీటీసీ స్థానాలకు గాను 575 స్థానాలను కూటమి గెలుచుకుందని వెల్లడి



దేశంలో రూ.500 నోట్లను రద్దు చేయాలంటూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు సోమవారం మరోసారి కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మార్కెట్‌లో కేవలం రూ.100, రూ.200 విలువ కలిగిన కరెన్సీ నోట్లను మాత్రమే చలామణిలో కొనసాగించాలని ఆయన పేర్కొన్నారు. గతంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి డిజిటల్ కరెన్సీపై సమర్పించిన నివేదికను ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు.

అమరావతిలో నిర్వహించిన మీడియా సమావేశంలో చంద్రబాబు మాట్లాడుతూ.. పెద్ద నోట్లను రద్దు చేయాలనే అంశంపై తాను నిరంతరం మాట్లాడుతుంటానని స్పష్టం చేశారు. "రూ.500, రూ.1,000, రూ.2,000 నోట్లను పూర్తిగా రద్దు చేయాలి. కేవలం రూ.100, రూ.200 నోట్లను మాత్రమే ఉంచాలి" అని ఆయన డిమాండ్ చేశారు. పెద్ద నోట్ల రద్దుతో నగదు వినియోగాన్ని నియంత్రించి, డిజిటల్ లావాదేవీలను ప్రోత్సహించడం ద్వారా అవినీతిని సమర్థవంతంగా అరికట్టవచ్చని సీఎం అభిప్రాయపడ్డారు. సాంకేతికతను సమర్థవంతంగా వినియోగిస్తే సంపద సృష్టి, పేదరిక నిర్మూలన కష్టమేమీ కాదని ఆయన పేర్కొన్నారు.

మిగతా 2లో

### ఇరాన్‌పై మరోసారి దాడి చేస్తారా?

## ట్రంప్ సమాధానం ఇదే..

- ఇరాన్‌పై కొత్త దాడులు జరిగే అవకాశం తక్కువన్న ట్రంప్
- అణు ఒప్పందం, హర్మూజ్ జలసంధిపై చర్చలు కీలకమని వ్యాఖ్య
- మూడు విమాన వాహక నౌకలు యుద్ధానికి సిద్ధంగా ఉన్నట్లు వెల్లడి
- ఉద్రిక్తతల తగ్గింపునకు గల్ఫ్ దేశాల దౌత్య ప్రయత్నాలు



ఇరాన్‌పై మరోసారి యుద్ధం చేయాల్సిన అవసరం రాకపోవచ్చని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అభిప్రాయపడ్డారు. అణు కార్యక్రమం, హర్మూజ్ జలసంధి పునఃప్రారంభంపై చర్చలు సానుకూలంగా సాగితే కొత్తగా సైనిక దాడులు చేసే అవకాశాలు చాలా తక్కువని చెప్పారు. అయితే అమెరికాతో బలమైన ఒప్పందానికి ఇరాన్ అంగీకరించకపోతే మాత్రం మరోసారి సైనిక చర్యలకు వెనుకాడబోమని హెచ్చరించారు. సీఎన్ఎన్‌కు ఆదివారం ఇచ్చిన 20 నిమిషాల ఫోన్ ఇంటర్వ్యూలో ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. చర్చలు ముందుకు సాగితే యుద్ధం అవసరం ఉండకపోవచ్చని పలుమార్లు స్పష్టం చేశారు. ఇప్పటికే ఇరాన్‌పై అమెరికా సైనికంగా, ఆర్థికంగా తీవ్ర ప్రభావం చూపిందని పేర్కొన్నారు. ఇరాన్‌లో ద్రవ్యోల్బణం 301 శాతానికి చేరిందని వ్యాఖ్యానించారు.

మిగతాది 2లో

### లోకేశ్ ఆదేశాలతోనే వైసీపీ నేతలపై

## తప్పుడు కేసులు!

- గుంటూరు జైల్లో లేళ్ల అప్పిరెడ్డిని ములాఖత్‌లో పరామర్శించిన అంబటి రాంబాబు
- కూటమి సర్కారు కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని మాజీ మంత్రి ఆరోపణ
- చిన్న ఘటనను అడ్డం పెట్టుకుని కుట్రపూరితంగా జైలుకు పంపారని మండిపాటు



కూటమి ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని... ఇందులో భాగంగానే వైసీపీ ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డిపై అక్రమ కేసులు బనాయించారని ఆ పార్టీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మంత్రి నారా లోకేశ్ ఆదేశాలతోనే రాష్ట్రంలో ప్రతిపక్ష నేతలపై తప్పుడు కేసులు నమోదు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. గుంటూరు జైల్లో రిమాండ్‌లో ఉన్న ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డిని అంబటి రాంబాబు, ఎమ్మెల్సీ తలశిల రఘురాం,

మిగతాది 2లో

### బంగ్లాదేశ్ తిరిగెళ్లేందుకు షేక్ హసీనా

## తొలి అడుగు..

- షేక్ హసీనా తిరిగి స్వదేశానికి వెళ్లేందుకు ప్రయత్నాలు
- కొత్త పాస్‌పోర్టు, జాతీయ గుర్తింపు కార్డు కోసం దరఖాస్తు
- ఢిల్లీలోని బంగ్లాదేశ్ రాయబార కార్యాలయానికి ఆమె తరఫు న్యాయవాదుల లేఖ
- హసీనాకు మరణశిక్ష విధించిన బంగ్లా ప్రత్యేక కోర్టు



భారత్‌లో ఉంటున్న బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా తిరిగి స్వదేశానికి వెళ్లేందుకు ప్రయత్నాలు ప్రారంభించారు. డిసెంబర్‌లో బంగ్లాదేశ్‌కు చేరుకోవాలన్న

## పట్నం నరేందర్‌రెడ్డిని అక్రమంగా అరెస్ట్ చేశారు: కేటీఆర్

- కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డిని అదుపులోకి తీసుకున్న పోలీసులు
- పార్టీ కార్యకర్త అంత్యక్రియలకు వెళుతుండగా పరిగి వద్ద అడ్డుకున్న వైనం
- రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో ముందస్తుగా అరెస్టు చేసినట్లు వెల్లడి



కొడంగల్ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ సీనియర్ నేత పట్నం నరేందర్‌రెడ్డి అరెస్టును ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా ఖండించారు. పార్టీ కార్యకర్త అంత్యక్రియలకు హాజరయ్యేందుకు వెళుతున్న నాయకుడిని పోలీసులు అక్రమంగా అదుపులోకి తీసుకోవడం ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిదర్శనమని ఆయన మండిపడ్డారు. వికారాబాద్ జిల్లా పరిగి సమీపంలోని బహార్‌పేట్ చౌరస్తా వద్ద పోలీసులు పట్నం నరేందర్‌రెడ్డి వాహనాన్ని అడ్డుకుని ఆయన్ను అదుపులోకి తీసుకున్నారు. ఆయన కోస్గిలో మరణించిన ఓ బీఆర్ఎస్ కార్యకర్త అంత్యక్రియలకు

మిగతాది 2లో

### లంచం తీసుకుంటూ

## ఏసీబీకి దొరికిపోయిన కేసర ఎస్సై

- చార్జ్‌షీట్ దాఖలు చేసేందుకు రూ.2 లక్షలు లంచం డిమాండ్ చేసిన ఎస్సై
- బాధితుడి ఫిర్యాదుతో రంగంలోకి దిగి ట్రాప్ వేసిన ఏసీబీ అధికారులు
- లంచం డబ్బులు తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డ సబ్ ఇన్‌స్పెక్టర్



## 2028 నాటికి కొడంగల్ భూములకు కృష్ణా జలాలు

**వచ్చే సంక్రాంతి తర్వాత రాష్ట్రవ్యాప్తంగా 'ప్రజాబలం' కార్యక్రమం**



- గత ప్రభుత్వ అప్పులు చెల్లిస్తూనే తెలంగాణ అభివృద్ధి
- పాలమూరును కరవు, వలసల నుంచి బయటపడేలా చేస్తాం
- కొడంగల్ అభివృద్ధికి రూ.9,053 కోట్లతో పనులకు శ్రీకారం
- ఎల్‌నినో పరిస్థితులను సమిష్టిగా ఎదుర్కొందాం: సీఎం రేవంత్‌రెడ్డి

కొడంగల్: గత ప్రభుత్వం చేసిన అప్పులను ఒకవైపు చెల్లిస్తూనే, మరోవైపు రాష్ట్రంలోని సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరించుకుంటూ తెలంగాణను దేశంలోనే అగ్రగామి అభివృద్ధి చెందిన రాష్ట్రంగా నిలబెట్టాలనే సంకల్పంతో పనిచేస్తున్నామని ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి పునరుద్ఘాటించారు.

గత 70 ఏళ్లుగా తీవ్ర అన్యాయానికి గురైన పాలమూరు జిల్లాను అవకాశం వచ్చినప్పుడు ఎందుకు అభివృద్ధి చేసుకోకూడదని ప్రశ్నించారు. కరవు, వలసలతో వెనుకబడిన పాలమూరు ప్రాంతాన్ని కచ్చితంగా అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు.

**2028 డిసెంబర్ నాటికి కృష్ణా జలాలు**

2028 డిసెంబర్ నాటికి కృష్ణానది జలాలతో కొడంగల్ భూములను తడిపి పచ్చని పంటలు పండించేలా చేయడం తన బాధ్యత అని ముఖ్యమంత్రి చెప్పారు. ఇందుకు పోలేపల్లి ఎల్లమ్మ అమ్మవారిపై ప్రమాణం చేసి మాటిస్తున్నానని పేర్కొన్నారు.

ఎల్‌నినో ప్రభావం, ప్రస్తుత పరిస్థితుల నేపథ్యంలో వచ్చే సంక్రాంతి తర్వాత 'ప్రజాబలం' కార్యక్రమాన్ని చేపట్టి రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో పర్యటిస్తానని తెలిపారు. వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గం పరిధిలోని

మిగతాది 2లో

## దీపావళి వేళ ఏపీలో అగ్నిప్రమాదాలు...

- దీపావళి వేళ ఆంధ్రప్రదేశ్‌లో పలుచోట్ల అగ్నిప్రమాదాలు
- గన్నవరంలో ఓ గృహోపకరణాల దుకాణంలో చెలరేగిన మంటలు
- ఆముదాలవలసలో ఆయిల్ గోడౌన్‌పై తారాజువ్వ పడి అగ్నిప్రమాదం
- తెనాలిలో షోరూంపై టపాసులు పడి మూడు ఎలక్ట్రిక్ స్కూటర్ల దగ్ధం



ఆంధ్రప్రదేశ్‌లో దీపావళి వేడుకల వేళ పలుచోట్ల అపశ్రుతులు చోటుచేసుకున్నాయి. బాణాసంచా కారణంగా సంభవించిన అగ్నిప్రమాదాలతో పెద్ద ఎత్తున ఆస్తి నష్టం వాటిల్లింది. ముఖ్యంగా కృష్ణా, శ్రీకాకుళం, గుంటూరు జిల్లాల్లో చోటుచేసుకున్న ఘటనలు తీవ్ర ఆందోళన కలిగించాయి.

# ఇరాన్‌పై మరోసారి దాడి చేస్తారా? ట్రంప్ సమాధానం ఇదే..

మరోవైపు అవసరమైతే ఇరాన్‌పై మళ్లీ దాడులు చేసేందుకు అమెరికా సైన్యం సిద్ధంగా ఉందని ట్రంప్ వెల్లడించారు. ప్రస్తుతం పశ్చిమాసియాలో మూడు విమాన వాహక నౌకలు మోహరించి ఉన్నాయని చెప్పారు. అవి పూర్తిస్థాయిలో యుద్ధానికి సిద్ధంగా ఉన్నాయని పేర్కొన్నారు.

ఇరాన్‌లోని విద్యుత్ కేంద్రాలు, వంతెనలు సహా కీలక మౌలిక సదుపాయాలను లక్ష్యంగా చేసుకున్నట్లు తెలిపారు. తమ వద్ద 38 వంతెనల వివరాలు ఉన్నాయని, గంటలో వాటిని ధ్వంసం చేయగలమని హెచ్చరించారు. అయితే వాటిని నాశనం చేయడం తనకు ఇష్టం లేదన్నారు. తిరిగి నిర్మించుకోవడానికి పదేళ్లు పట్టవచ్చని అభిప్రాయపడ్డారు.

ఇటీవల అమెరికా మధ్యంతర ఎన్నికల్లో ట్రంప్ రిపబ్లికన్ పార్టీకి ఎదురుదెబ్బ తగిలిన నేపథ్యంలో పశ్చిమాసియాలో దౌత్య ప్రయత్నాలు ఊపందుకున్నాయి. ఉద్రిక్తతలు తగ్గించేందుకు ఖతార్ రాజు షేక్ తమీమ్ బిన్ హమద్ అల్ థానీతో ట్రంప్ చర్చించినట్లు ఖతార్ వెల్లడించింది. ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాఘ్చీ.. సౌదీ అరేబియా, యూఏఈ, ఒమన్, పాకిస్థాన్ సహా పలు దేశాల ప్రతినిధులతోనూ చర్చలు జరిపారు. అయితే అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో మాత్రం చర్చల్లో తక్షణ పురోగతి కనిపించడం లేదన్నారు. ఇరాన్ డిమాండ్లు ఆమోదయోగ్యం కానివిగా అభివర్ణించారు.

అమెరికా దాడులతో ఇరాన్ వైమానిక రక్షణ వ్యవస్థలు ధ్వంసమయ్యాయని ట్రంప్ పేర్కొన్నారు. ప్రస్తుతం ఆ దేశం వద్ద కేవలం 10 శాతం క్షిపణి సామర్థ్యం, 15 శాతం డ్రోన్ల సామర్థ్యం మాత్రమే మిగిలాయని అన్నారు. ఆయుధ తయారీ కేంద్రాలు కూడా చాలావరకు దెబ్బతిన్నాయని చెప్పారు. ఇరాన్ ఒప్పందానికి ఆసక్తిగా ఉందని, అందువల్ల మరోసారి యుద్ధం వచ్చే అవకాశం తక్కువేనని ట్రంప్ అభిప్రాయపడ్డారు.

# బంగ్లాదేశ్ తిరిగెళ్లేందుకు షేక్ హసీనా తొలి అడుగు..

భారత్‌లో ఉంటున్న బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా తిరిగి స్వదేశానికి వెళ్లేందుకు ప్రయత్నాలు ప్రారంభించారు. డిసెంబర్‌లో బంగ్లాదేశ్‌కు చేరుకోవాలన్న లక్ష్యంతో కొత్త పాస్‌పోర్టు, జాతీయ గుర్తింపు కార్డు కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఈ మేరకు ఢిల్లీలోని బంగ్లాదేశ్ రాయబార కార్యాలయానికి ఆమె తరఫు న్యాయవాదులు లేఖ రాశారు. అయితే హసీనాను స్వదేశానికి రప్పించేందుకు పాస్‌పోర్టు అవసరం లేదని, భారత్ ఆమెను అప్పగించాలని బంగ్లాదేశ్ ప్రభుత్వం పట్టుబడుతోంది. దీంతో ఈ వ్యవహారం మరోసారి ఇరు దేశాల మధ్య దౌత్యపరమైన చర్చకు దారితీసింది. రాయిటర్స్ కథనం ప్రకారం.. హసీనా తరఫు న్యాయవాదులు సోమవారం ఢిల్లీలోని బంగ్లాదేశ్ రాయబార కార్యాలయానికి లేఖ పంపారు. గతంలో ఆమె పాస్‌పోర్టు, జాతీయ గుర్తింపు కార్డులను బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వం రద్దు చేసినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో కొత్త పత్రాలు జారీ చేయాలని కోరారు. వీలైనంత త్వరగా దరఖాస్తును పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. 2024 ఆగస్టులో విద్యార్థుల ఆందోళనల నేపథ్యంలో అధికారం కోల్పోయిన తర్వాత హసీనా భారత్‌కు వచ్చారు. అప్పటి నుంచి ఆమె ఇక్కడే ఉంటున్నారు. హసీనాకు కొత్త పాస్‌పోర్టు జారీ చేయాల్సిన అవసరం లేదని బంగ్లాదేశ్ విదేశాంగ శాఖ సహాయ మంత్రి హుమాయున్ కబీర్ స్పష్టం చేశారు. భారత్‌తో ఉన్న ఒప్పందం ప్రకారం ఆమెను తమకు అప్పగించాలని కోరారు. మరోవైపు న్యాయశాఖ మంత్రి ఎం.డి. అసదుజ్జమాన్ కూడా ఇదే వైఖరిని వెల్లడించారు. ఈ ప్రక్రియ చట్టబద్ధంగా సాగుతుందని తెలిపారు. 2024లో నిరసనల అణచివేతకు సంబంధించిన మానవత్వానికి వ్యతిరేక నేరాల కేసులో బంగ్లాదేశ్ ప్రత్యేక న్యాయస్థానం 2025 నవంబరులో హసీనాను దోషిగా నిర్ధారించి మరణశిక్ష విధించిన విషయం తెలిసిందే. ఈ తీర్పును ఆమె తిరస్కరిస్తున్నారు. డిసెంబర్‌లో స్వదేశానికి తిరిగి వెళ్లి కోర్టు ఎదుట లొంగిపోవాలన్నది ఆమె ప్రణాళిక. ఈ పరిణామం భారత్-బంగ్లాదేశ్ సంబంధాలపైనా ప్రభావం చూపే అవకాశముంది.



# లంచం తీసుకుంటూ ఏసీబీకి దొరికిపోయిన కీసర ఎస్సై

హైదరాబాద్ లోని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా పరిధిలోని కీసర పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తున్న సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ లంచం తీసుకుంటూ అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. ఒక కేసుకు సంబంధించి చార్జ్‌షీట్ దాఖలు చేయడానికి బాధితుడి నుంచి రూ.2 లక్షలు తీసుకుంటుండగా అధికారులు ఆయన్ను అదుపులోకి తీసుకున్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన ఒక కేసుకు సంబంధించి చార్జ్‌షీట్ వేయాలని బాధితుడు ఎస్సై శ్రీనివాస్‌ను కోరారు. ఇందుకు ప్రతిఫలంగా ఎస్సై రూ.2 లక్షల నగదు లంచంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. అంత పెద్ద మొత్తం ఇవ్వలేకపోయిన బాధితుడు చివరకు ఏసీబీ అధికారులను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. బాధితుడి ఫిర్యాదు మేరకు ఏసీబీ అధికారులు పక్కా ప్రణాళికతో రంగంలోకి దిగారు. ఈ ఉదయం శిల్పా నగర్ వద్ద బాధితుడి నుంచి ఎస్సై శ్రీనివాస్ రూ.2 లక్షల నగదును లంచంగా తీసుకుంటుండగా ఏసీబీ బృందం ఆయన్ను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకుంది. ఆయన వద్ద నుంచి నగదును స్వాధీనం చేసుకుని, తదుపరి విచారణ చేపట్టారు. కీసర పోలీస్ స్టేషన్‌లో కొద్ది నెలల వ్యవధిలోనే ఇలాంటి అవినీతి ఘటన మరోసారి వెలుగుచూడటం పోలీస్ శాఖలో తీవ్ర చర్చనీయాంశమైంది. గతంలోనూ స్టేషన్ బెయిల్ కోసం రూ.5 లక్షలు డిమాండ్ చేస్తూ ఇక్కడి ఇన్‌స్పెక్టర్ ఏసీబీకి పట్టుబడిన సంగతి తెలిసిందే. ఆ ఘటన మరువకముందే తాజాగా మరో ఎస్సై లంచం తీసుకుంటూ దొరికిపోవడంతో స్థానికంగా కలకలం రేగింది. పట్టుబడిన ఎస్సై శ్రీనివాస్‌ను ఏసీబీ ప్రత్యేక కోర్టులో హాజరుపరచనున్నారు.

# రూ.500 నోట్లను రద్దు చేయాలి..

ఇటీవల ముగిసిన ఆంధ్రప్రదేశ్ స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎన్డీయే కూటమి.. ధన బలాన్ని పూర్తిగా నియంత్రించగలిగిందని చంద్రబాబు తెలిపారు. ఈ ఎన్నికల ఫలితాలు కేవలం కూటమి విజయాన్ని మాత్రమే కాకుండా మంచి పాలన, సామాజిక న్యాయం, నూతన నాయకత్వం, ప్రజాస్వామ్య విలువల పట్ల ప్రజలకున్న విశ్వాసానికి నిదర్శనమని చెప్పారు. 2024 సార్వత్రిక ఎన్నికలతో పోలిస్తే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎన్డీయేకు ప్రజా మద్దతు మరింత పెరిగిందని ఆయన వివరించారు.

పట్టణ స్థానిక సంస్థలు, పరిషత్ ఎన్నికలు రెండింటినీ కలిపి ఎన్డీయే కూటమికి 58.9 శాతం ఓట్లు వచ్చాయని చంద్రబాబు వెల్లడించారు. 2024 ఎన్నికల్లో వచ్చిన 55.3 శాతం ఓట్లతో పోలిస్తే ఇది 3.6 శాతం పెరిగిందన్నారు. ఇదే సమయంలో వైసీపీ ఓట్ల శాతం 39.81 శాతం నుంచి 33.56 శాతానికి పడిపోయిందని, అంటే 6.25 శాతం తగ్గిందని చెప్పారు. ఫలితంగా స్థానిక సంస్థల పోరులో కూటమికి, వైసీపీకి మధ్య ఓట్ల తేడా 25.34 శాతంగా నమోదైందని వివరించారు.

పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎన్డీయే కూటమి 59.9 శాతం ఓట్లు సాధించగా, వైసీపీకి కేవలం 34.3 శాతం ఓట్లు మాత్రమే వచ్చాయని సీఎం తెలిపారు. పట్టణాల్లో కూటమి ఏకంగా 94 శాతం స్ట్రైక్ రేట్ సాధించిందన్నారు. జడ్పీటీసీ ఎన్నికల్లో కూటమికి 57.6 శాతం, వైసీపీకి 39.7 శాతం ఓట్లు దక్కగా.. కూటమి 87.5 శాతం స్ట్రైక్ రేట్ నమోదు చేసిందని చెప్పారు. కూటమికి, వైసీపీకి మధ్య ఓట్ల వ్యత్యాసం పట్టణాల్లో 25.6 శాతంగా, గ్రామీణ ప్రాంతాల్లో 17.9 శాతంగా ఉందని తెలిపారు.

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 659 జడ్పీటీసీ స్థానాల్లో కూటమి ఏకంగా 575 స్థానాలను కైవసం చేసుకుందని ముఖ్యమంత్రి చెప్పారు. మొత్తం 28 జిల్లాల్లో 27 జిల్లాల్లో కూటమి పూర్తి ఆధిపత్యం సాధించిందని, ఒక్క అల్లూరి సీతారామరాజు జిల్లాలో మాత్రమే వైసీపీ అధిక జడ్పీటీసీ స్థానాలు గెలుచుకుందని పేర్కొన్నారు. ఏడు జిల్లాల్లో వైసీపీ ఒక్క జడ్పీటీసీ సీటును కూడా గెలవలేకపోయిందని వివరించారు. అలాగే, 9,818 ఎంపీటీసీ స్థానాల్లో కూటమి 7,803 స్థానాలను గెలుచుకుందని, రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 90 శాతం మండల పరిషత్ అధ్యక్ష పదవులు కూటమికే దక్కనున్నాయని తెలిపారు.

పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ కూటమి తిరుగులేని ఆధిక్యాన్ని ప్రదర్శించిందని చంద్రబాబు పేర్కొన్నారు. మొత్తం 100 మేయర్, మున్సిపల్ ఛైర్‌పర్సన్ పదవుల్లో కూటమి 94 స్థానాలను గెలుచుకుంది. ఇందులో 13 మేయర్ స్థానాల్లో 12 స్థానాలు, 87 ఛైర్‌పర్సన్ స్థానాల్లో 82 స్థానాలు కూటమి ఖాతాలో పడ్డాయి. పార్టీల వారీగా చూస్తే తెలుగుదేశం పార్టీ 70, జనసేన 20, బీజేపీ 4 మేయర్/ఛైర్‌పర్సన్ స్థానాలను దక్కించుకున్నాయి. మొత్తం 3,941 వార్డుల్లో కూటమి 3,233 వార్డులను (82 శాతం) గెలుచుకుంది. 100 పట్టణ స్థానిక సంస్థల్లో 95 చోట్ల కూటమి కౌన్సిల్ మెజారిటీ సాధించగా, 16 మున్సిపాలిటీల్లోని అన్ని వార్డులనూ క్లీన్ స్వీప్ చేసింది. మరోవైపు, వైసీపీ కేవలం నాలుగు పట్టణ స్థానిక సంస్థలను, 558 వార్డులను మాత్రమే గెలుచుకుందని, 22 పట్టణాల్లో ఒక్క వార్డు కూడా గెలవలేకపోయిందని ముఖ్యమంత్రి తెలిపారు.

# 2028 నాటికి కొడంగల్ భూములకు కృష్ణా జలాలు

రూ.9,053 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం

వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గం పరిధిలోని లగచర్ల పారిశ్రామిక పార్కులో ఏర్పాటు చేసిన 'రైతన్నతో ఆత్మీయ సభ'లో సీఎం పాల్గొని ప్రసంగించారు. అంతకుముందు నియోజకవర్గ పరిధిలో రూ.9,053 కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు సంబంధించిన శిలాఫలకాలను ఆవిష్కరించారు.

పోలేపల్లి ఎల్లమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు తీసుకున్న అనంతరం రైతులతో కలిసి పాదయాత్రగా సభా ప్రాంగణానికి చేరుకున్నారు.

ఈ కార్యక్రమంలో శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు దామోదర రాజనర్సింహ, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, జూపల్లి కృష్ణారావు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, వివేక్ వెంకటస్వామి, వాకిటి శ్రీహరి, మహమ్మద్ అజారుద్దీన్, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్‌రెడ్డి, ఎమ్మెల్సీ, పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్‌తో పాటు ఎంపీలు, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు, రైతులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

### దశాబ్దాలుగా పాలమూరుకు అన్యాయం

పాలమూరు ప్రాంతం ఏనాడూ ఆశించిన స్థాయిలో అభివృద్ధికి నోచుకోలేదని సీఎం అన్నారు. ఎంతో మంది నాయకులు వచ్చినా వలసలు ఆగలేదని, ఈ ప్రాంతం పంటలకు నోచుకోలేదని పేర్కొన్నారు.

భీమా, నెట్టెంపాడు, కోయిల్‌సాగర్, జూరాల, పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టులు దశాబ్దాలుగా ముందుకు సాగలేదని అన్నారు. తెలంగాణ ఏర్పడిన తర్వాతైనా పరిస్థితుల్లో మార్పు వస్తుందని భావించినా ఆశించిన ప్రయోజనం దక్కలేదని పేర్కొన్నారు. మక్తల్-నారాయణపేట-కొడంగల్ ఎత్తిపోతల పథకాన్ని పదేళ్లపాటు పక్కన పెట్టారని ఆరోపించారు.

### పరిశ్రమలతో వేలాది ఉద్యోగాలు

అవకాశం వచ్చినప్పుడు పాలమూరు, కొడంగల్ ప్రాంతాన్ని ఎందుకు అభివృద్ధి చేసుకోకూడదని సీఎం ప్రశ్నించారు. కొడంగల్ ప్రాంతంలో వేల కోట్ల రూపాయల పెట్టుబడులతో పరిశ్రమలు రానున్నాయని తెలిపారు. పారిశ్రామిక వాడను అభివృద్ధి చేసి పరిశ్రమలను ఏర్పాటు చేయడం ద్వారా వేలాది మంది యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామని చెప్పారు. రాజేంద్రనగర్ నుంచి చేవెళ్ల, షాబాద్, పరిగి, కొడంగల్ ప్రాంతాలకు రహదారులను అభివృద్ధి చేయడంతో పాటు పరిశ్రమలను కూడా తీసుకురానున్నట్లు వివరించారు. ఒకవైపు గత ప్రభుత్వం చేసిన అప్పులను చెల్లించుకుంటూనే, మరోవైపు తెలంగాణను అభివృద్ధి చేసుకుంటూ ముందుకు సాగుతున్నామని సీఎం తెలిపారు. ఈ ప్రాంత అభివృద్ధికి ప్రజలు అండగా నిలవాలని కోరారు.

### ఆరుతడి పంటలే వేయండి

ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు తగ్గి తీవ్ర నీటి ఎద్దడి పరిస్థితులు ఏర్పడ్డాయని సీఎం అన్నారు. ప్రస్తుత పరిస్థితులను రైతులు, ప్రజలు అర్థం చేసుకోవాలని సూచించారు. నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని రైతులు ఆరుతడి పంటలు సాగు చేయాలని మరోసారి విజ్ఞప్తి చేశారు. ఎల్‌నినో ప్రభావాన్ని అందరం కలిసికట్టుగా ఎదుర్కొందామని పిలుపునిచ్చారు. వచ్చే సంక్రాంతి తర్వాత 'ప్రజాబలం' కార్యక్రమం ద్వారా అన్ని ప్రాంతాల్లో పర్యటిస్తానని తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో సన్నబియ్యం విషయంలో ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని సీఎం చెప్పారు. ఒక సీజన్‌లో వరి పంట సాగు చేయకపోయినా ప్రభుత్వం వద్ద తగినంత బియ్యం నిల్వలు ఉన్నాయని తెలిపారు.

# దీపావళి వేళ ఏపీలో అగ్నిప్రమాదాలు..

వివరాల్లోకి వెళితే, కృష్ణా జిల్లా గన్నవరంలోని ఒక గృహోపకరణాల దుకాణంలో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చారు. ఈ ప్రమాదంలో సదరు దుకాణానికి భారీగా ఆస్తి నష్టం వాటిల్లినట్లు తెలుస్తోంది. శ్రీకాకుళం జిల్లా ఆముదాలవలసలో బాణాసంచా కారణంగా ఒక ఆయిల్ గోడౌన్‌లో మంటలు చెలరేగాయి. వేడుకల్లో భాగంగా కాల్చిన తారాజువ్వ నేరుగా గోడౌన్‌పై పడటంతో ఈ ప్రమాదం జరిగినట్లు స్థానికులు తెలిపారు. ఇక గుంటూరు జిల్లా తెనాలిలోని గంగమ్మపేటలో ఉన్న ఒక ఎలక్ట్రిక్ స్కూటర్ల షోరూంలోకి టపాసులు దూసుకెళ్లడంతో ఒక్కసారిగా మంటలు వ్యాపించాయి. ఈ ఘటనలో మూడు ఎలక్ట్రిక్ స్కూటర్లు పూర్తిగా కాలిబూడిదయ్యాయి. ఈ ప్రధాన ఘటనలే కాకుండా, పండుగ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా పలుచోట్ల చిన్నపాటి అగ్నిప్రమాదాలు నమోదైనట్లు అధికారులు వెల్లడించారు.

# లోకేశ్ ఆదేశాలతోనే

## వైసీపీ నేతలపై తప్పుడు కేసులు: అంబటి రాంబాబు

ఎమ్మెల్సీ తలశిల రఘురాం, తాడికొండ నియోజకవర్గ సమన్వయకర్త డైమండ్ బాబు ములాఖత్ ద్వారా పరామర్శించారు. అనంతరం జైలు వెలుపల అంబటి రాంబాబు మీడియాతో మాట్లాడారు. ప్రశాంతంగా ఉండే గుంటూరు జిల్లాలో కూటమి ప్రభుత్వం దుష్ట సంప్రదాయాలకు తెరతీసిందని అంబటి విమర్శించారు. "ఎన్నికల ప్రక్రియ ముగిసిన తర్వాత బస్సులో నుంచి వెంగళాయపాలెం బ్యాలెట్ బాక్స్‌ను కిందకు ఎందుకు దించారు? ఓ చిన్న ఘటనను అడ్డంపెట్టుకుని కేసు నమోదు చేయడం అత్యంత దుర్మార్గం. ఎలాగైనా సరే అప్పిరెడ్డిని జైల్లో పెట్టాలనే ఉద్దేశంతో లోకేశ్, ఎంపీ పెమ్మసాని చంద్రశేఖర్ కుట్ర పన్నారు" అని అంబటి ఆరోపించారు. చురుగ్గా పనిచేస్తున్న వైసీపీ నాయకులను లక్ష్యంగా చేసుకుని జైళ్లకు పంపే కుట్రలు జరుగుతున్నాయని, అయితే ఇలాంటి చర్యలకు పార్టీ నేతలు ఎవరూ భయపడబోరని ఆయన స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల అనంతరం బ్యాలెట్ బాక్సు తరలింపు వివాదంలో విధుల నిర్వహణకు ఆటంకం కలిగించారనే ఆరోపణలతో నవంబర్ 6న పోలీసులు అప్పిరెడ్డిని అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే.

# పట్నం నరేందర్‌రెడ్డిని అక్రమంగా అరెస్ట్ చేశారు

వికారాబాద్ జిల్లా పరిగి సమీపంలోని బహార్‌పేట్ చౌరస్తా వద్ద పోలీసులు పట్నం నరేందర్‌రెడ్డి వాహనాన్ని అడ్డుకుని ఆయన్ను అదుపులోకి తీసుకున్నారు. ఆయన కోస్గిలో మరణించిన ఓ బీఆర్ఎస్ కార్యకర్త అంత్యక్రియలకు వెళుతుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. ఆ ప్రాంతంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన ఉన్నందున, ముందస్తు జాగ్రత్త చర్యగానే నరేందర్‌రెడ్డిని అదుపులోకి తీసుకున్నామని పోలీసులు తెలిపారు. ఈ అరెస్టుతో ఆగ్రహించిన బీఆర్ఎస్ కార్యకర్తలు పోలీసు వాహనాన్ని చుట్టుముట్టి నిరసన వ్యక్తం చేశారు. ఈ ఘటనపై కేటీఆర్ స్పందిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. "పరామర్శించేందుకు వెళుతున్న నాయకుడిని అరెస్టు చేయాల్సిన అవసరం ఏముంది? బాధిత కుటుంబానికి అండగా నిలవడం కూడా ఇందిరమ్మ రాజ్యంలో నేరమైందా? నిర్బంధాలతో ప్రతిపక్షాలను భయభ్రాంతులకు గురిచేయడమే కాంగ్రెస్ పార్టీ పాలనగా మార్చుకుంది. కాంగ్రెస్ ప్రభుత్వ కక్షసాధింపు చర్యలకు బీఆర్ఎస్ ఏమాత్రం భయపడదు. ప్రజల, కార్యకర్తల పక్షాన పోరాటం కొనసాగుతుంది. పట్నం నరేందర్‌రెడ్డిని ఎలాంటి షరతులు లేకుండా విడుదల చేయాలి" అని డిమాండ్ చేశారు. మరోవైపు, పట్నం నరేందర్‌రెడ్డి అరెస్టును మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి కూడా ఖండించారు. ప్రతిపక్ష నేతలను అకారణంగా నిర్బంధించడం ప్రజాస్వామ్య విరుద్ధమని పార్టీ నేతలు స్పష్టం చేశారు.

# ప్రధాని మోదీతో ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ కీలక ఫోన్ సంభాషణ

రష్యా-ఉక్రెయిన్ మధ్య కొనసాగుతున్న యుద్ధ సంక్షోభాన్ని కేవలం చర్చలు, దౌత్య మార్గాల ద్వారానే పరిష్కరించుకోవాలని భారత ప్రధాని నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలొదిమిర్ జెలెన్‌స్కీ సోమవారం సాయంత్రం ప్రధాని మోదీతో టెలిఫోన్‌లో మాట్లాడారు. ఈ సంభాషణకు సంబంధించిన వివరాలను భారత ప్రధానమంత్రి కార్యాలయం అధికారికంగా విడుదల చేసింది. పీఎంఓ ప్రకటన ప్రకారం.. రష్యాతో నెలకొన్న ప్రస్తుత యుద్ధ పరిణామాలపై తన అభిప్రాయాలను అధ్యక్షుడు జెలెన్‌స్కీ ప్రధాని మోదీతో పంచుకున్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ, సమస్యల పరిష్కారంలో భారత్ ఎల్లప్పుడూ అనుసరించే 'మానవతా దృక్పథాన్ని' (నబఖిఅ-ఎఖఅ-ీతీఅఇ ఖజూజూతీశ్ఖిఎష్ట్ర) పునరుద్ఘాటించారు. వివాదాలను కేవలం చర్చలు, దౌత్యం ద్వారానే పరిష్కరించుకోవాలనేది భారత్ యొక్క స్థిరమైన విధానమని స్పష్టం చేశారు. ఈ ప్రాంతంలో శాంతిని పునరుద్ధరించేందుకు ఉద్దేశించిన అన్ని రకాల ప్రయత్నాలకు తమ వంతు సహకారం అందించేందుకు భారత్ సిద్ధంగా ఉందని ప్రధాని తెలిపారు. అలాగే, ఇరు దేశాల ప్రజల ప్రయోజనాల దృష్ట్యా వివిధ రంగాలలో భారత్-ఉక్రెయిన్ ద్వైపాక్షిక సహకారాన్ని మరింత బలోపేతం చేసుకోవడంపై కూడా నేతలిద్దరూ చర్చించారు. మరోవైపు, ఈ ఫోన్ సంభాషణపై ఉక్రెయిన్ అధ్యక్ష కార్యాలయం కూడా ఒక ప్రకటన విడుదల చేసింది. యుద్ధాన్ని ముగింపు దశకు తీసుకువచ్చేందుకు అవసరమైన దౌత్య ప్రక్రియలు, తదుపరి చర్యలపై ప్రధాని మోదీతో చర్చించినట్లు పేర్కొంది. రాబోయే అబూదాబీ సమావేశ ఎజెండా కోసం ఉక్రెయిన్ సిద్ధమవుతోందని జెలెన్‌స్కీ తెలిపారు. ఉక్రెయిన్ ఎల్లప్పుడూ నిర్మాణాత్మక వైఖరితోనే ఉందని, రష్యా నుంచి కూడా యుద్ధ ఉద్రిక్తతలను తగ్గించే విధంగా అలాంటి చొరవే అవసరమని ఆయన పేర్కొన్నారు.

## బేడ బుడగ జంగం హాస్టల్ విద్యార్థులకు టపాసులు పంపి వారి కళ్ళలో ఆనందం చూసిన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.

పల్లె వెలుగు నంద్యాల రూరల్. దీపావళి పండుగను పురస్కరించుకొని నంద్యాల వై ఎస్



ఆర్ నగర్‌లోని నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆవాసీయ విద్యాలయంలోని బుడగ జంగం హాస్టల్ చిన్నారులకు నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ బైరెడ్డి శబరి దీపావళి టపాసులు పంపించి హాస్టల్ విద్యార్థుల ముఖాల్లో చిరునవ్వులు నింపి, వారి కళ్ళలో ఆనందం చూశారు. చిన్నారులు ఎంతో ఆనందంగా దీపావళి జరుపుకుంటూ ఎంపీ కి హృదయపూర్వక దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. బేడ బుడగ జంగం సంచార జాతీ చిన్నారుల సంతోషమే తనకు నిజమైన పండుగ, ఆనందమని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి చెప్పారు. ఎంతో విశిష్టమైన, ఆనందాల దీపావళి పండుగకు తమకు టపాసులు పంపి మమ్మల్ని ఆనందపరిచిన నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరికి నంద్యాల వై ఎస్ ఆర్ నగర్ లోని నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆదివాసీయ విద్యాలయం ( హాస్టల్) నిర్వాహకులు గడ్డం. సుబ్బారాయుడు, హాస్టల్ వార్డన్ నాగలక్ష్మి, రాజేశ్వరమ్మ, లక్ష్మిదేవి, సిబ్బంది సౌజన్య, సరోజ, లక్ష్మి, రాధా, హాస్టల్ విద్యార్థులు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

## కమిషనర్‌కు కాంట్రాక్టర్ల అభినందనలు

పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ : కర్నూలు నగరపాలక సంస్థ ఎన్నికలను ప్రశాంతంగా, విజయవంతంగా నిర్వహించడంలో కీలక పాత్ర పోషించిన కమిషనర్ చల్లా ఓబులేసును కాంట్రాక్టర్లు అభినందించారు. సోమవారం స్థానిక ఎస్‌బీఐ ఎంప్లాయీస్ కాలనీలోని



నగరపాలక సంస్థ సమావేశ భవనంలో కమిషనర్‌ను కలిసి శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ఎన్నికల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు, వసతుల కల్పనలో కాంట్రాక్టర్లు ఎంతో శ్రమించారని, ఎన్నికలు విజయవంతం కావడంలో వారు సైతం తమ వంతు పాత్ర పోషించారని కమిషనర్ కొనియాడారు.కాంట్రాక్టర్లు మాట్లాడుతూ.. ఎన్నికల నిర్వహణలో హడావుడికి తావులేకుండా ముందస్తు ప్రణాళికతో ఎప్పటికప్పుడు దిశానిర్దేశం చేస్తూ, ఎన్నికలు విజయవంతం కావడంలో కమిషనర్ కీలక పాత్ర పోషించారని తెలిపారు. ఎన్నికల ఏర్పాట్ల కోసం రాత్రింబవళ్లు శ్రమించారని అభినందించారు.ఈ కార్యక్రమంలో కాంట్రాక్టర్లు ఎం.మనోహర్ రెడ్డి, షరీఫ్, ఎండీ రవి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## చెత్త వేస్తున్న ప్రాంతాల్లో అవగాహన కల్పించాలి

- నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు
- ప్రభుత్వాసుపత్రిలో చెత్త సేకరణలో లోపాలు ఉండరాదు

పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ : కర్నూలు నగరంలోని రహదారులు, ఖాళీ స్థలాలు, ఇతర



బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేస్తున్న ప్రాంతాలను గుర్తించి, ఆయా ప్రాంతాల ప్రజలకు చెత్త వేయకుండా అవగాహన కల్పించాలని, ఇంటింటి చెత్త సేకరణకు ప్రజలు సహకరించేలా చర్యలు తీసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు ఆదేశించారు. సోమవారం గిప్సన్ కాలనీ, బిర్లా గేట్, కృష్ణ నగర్, చెన్నమ్మ సర్కిల్ తదితర ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. అనంతరం కల్లూరు వార్డు కార్యాలయంలో నీటి సరఫరా, మరమ్మతులకు సంబంధించి ఇటీవల తెప్పించిన సామగ్రిని పరిశీలించారు.ప్రభుత్వ ఆసుపత్రిలోని అన్న క్యాంటీన్‌ను తనిఖీ చేసిన కమిషనర్‌ను ఆసుపత్రి పారిశుద్ధ్య పర్యవేక్షక సిబ్బంది, చెత్త సేకరణలో ఎదురవుతున్న సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై వెంటనే స్పందించిన కమిషనర్ సంబంధిత పారిశుద్ధ్య సిబ్బందితో మాట్లాడి, ఆసుపత్రిలో ప్రతిరోజూ రెండు పర్యాయాలు చెత్త సేకరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వ సెలవు దినాల్లో సైతం చెత్త సేకరణకు ఎలాంటి అంతరాయం కలగకుండా చూడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఈ ప్రవీణ్ కుమార్ రెడ్డి, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు జయన్న, జిలానీ, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# నంద్యాల రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో జూనియర్ రెడ్ క్రాస్,యూత్ రెడ్ క్రాస్ నందు శిక్షణ పొందిన నంద్యాల విద్యార్థులను అభినందించిన జిల్లా కలెక్టర్ రాజ కుమారి గణియా.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. రెడ్ క్రాస్ కార్యక్రమాల్లో పాల్గొని రెడ్ క్రాస్ కు సంబంధించిన పాత్ర పోషించాలని సూచించారు. ఈ





ప్రెసిడెంట్/ గౌరవ జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియ ఆదేశాల మేరకు అయ్యలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన నలుగురు విద్యార్థులు శ్రీకాకుళం నందు మూడు రోజులు పాటు జరిగిన జూనియర్ రెడ్ క్రాస్ శిక్షణ తరగతుల కార్యక్రమాల్లో పాల్గొన్నారని, నంద్యాల శ్రీరామకృష్ణ డిగ్రీ కళాశాలకు చెందిన నలుగురు విద్యార్థులు చిత్తూరులో మూడు రోజులు పాటు జరిగిన జరిగిన యూత్ రెడ్ క్రాస్ శిక్షణ పలు అంశాల్లో శిక్షణ పొందడం జరిగిందని జిల్లా చైర్మన్ దస్తగిరి పర్ల తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శిక్షణ పొందిన విద్యార్థులతో మాట్లాడి వారు శిక్షణ పొందిన అంశాల గురించి తెలుసుకోవడం జరిగింది. జిల్లాలో జూనియర్ రెడ్ క్రాస్, యూత్ రెడ్ క్రాస్ విస్తృతపరచడంలో సహకారం అందించాలని జిల్లాలో ఏర్పాటు చేసే జూనియర్, యూత్ క్రాస్ శిబిరాలలో పాల్గొని తోటి విద్యార్థులకు శిక్షణ అంశాలు నేర్పించడంలో తగిన కార్యక్రమంలో రెడ్ క్రాస్ జిల్లా సెక్రెటరీ మరియు జిల్లా స్కిల్ డెవలప్మెంట్ అధికారి వజ్రాల శ్రీకాంత్ రెడ్డి, రెడ్ క్రాస్ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉస్మాన్ భాష, రెడ్ క్రాస్ డి ఎఫ్ ఓ అబ్దుల్లా, రామక్రిష్ణ డిగ్రీ కళాశాల విద్యార్థులు యూత్ రెడ్ క్రాస్ తరపున రవి కిరణ్, నరసింహా, లక్ష్మీదేవి, స్పందన అయ్యలూరు జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులు జూనియర్ రెడ్ క్రాస్ తరపున అస్లాం, అస్రఫ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారి దర్శనానికి వెళుతూ

### ప్రమాదంలో మహిళ దుర్మరణం

**ఏ నిమిషానికి ఏమి జరుగునో ఎవరూహించెదరు... విధివిధానమును తప్పించుటకై ఎవరు సాహసించెదరు... అని కవి కొసరాజు రాఘవయ్య రాసినట్లుగా.. ఎప్పుడు ఏమి జరుగుతుందో ఊహించడం కష్టం. దైవ దర్శనానికి వెళుతున్న ఓ కుటుంబం ప్రమాదానికి గురైంది. శునకం రూపంలో మృత్యువు వచ్చి ఓ కుటుంబాన్ని విషాదంలోకి నింపింది. ఇందుకు సంబంధించి వివరాల్లోకి వెళితే....**



బండి ఆత్మకూరు పల్లె వెలుగు నవంబర్ 9: వెలుగోడు మండలం గుంతకందాల గ్రామానికి చెందిన జంగం విజయుడు ఓ ఆటో నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నాడు.

జంగం విజయుడు, అతని భార్య సోమేశ్వరమ్మ (40) తోపాటు తల్లి శారదమ్మతో కలిసి నంద్యాలలోని జగజ్జనని ఆలయంలో పూజలు నిర్వహించేందుకు గుంతకందాల గ్రామం నుండి ఆటోలో బయలుదేరారు. బండి ఆత్మకూరు మండలం పెద్దదేవలాపురం గ్రామానికి వస్తున్న సమీపంలో అభయాంజనేయ స్వామి ఆలయం వద్ద ఓశునకం ఆటోగా అడ్డుగా వచ్చింది. దీంతో విజయుడు కుక్కను తప్పించబోయే ప్రయత్నంలో ఆటో వెళ్లి పక్కనే ఉన్న గోడకు గుద్దుకుంది. ఆటోలో ఉన్న విజయుడు భార్య సోమేశ్వరమ్మ గోడకు తల గుద్దుకొని ఆటోలో నుండి ఎగిరి పడింది. తలకు రక్త గాయం కావడంతో అక్కడికక్కడే దుర్మరణం చెందింది. ఆటోలో ఉన్న తల్లి శారదమ్మకు కాలు విరుగగా, విజయుడు కూడా మూగ దెబ్బలకు గురయ్యాడు. దైవదర్శనానికి వెళుతూ ప్రమాదానికి గురి అయ్యి ఆ కుటుంబం విషాదఛాయల్లో నింపింది. సోమవారం తెల్లవారుజామున ఈ సంఘటన తెలిసిన వెంటనే, పెద్దదేవలాపురం గ్రామానికి చెందిన ప్రజలు, అభయాంజనేయ స్వామి ఆలయం వద్ద ఉన్న భక్తులు సంఘటన స్థలానికి చేరుకొని జరిగిన సంఘటనపై విషాదం వ్యక్తం చేశారు. సంఘటన తెలిసి వెంటనే బండి ఆత్మకూరు పోలీసులు పెద్దదేవలాపురం గ్రామానికి చేరుకున్నారు. సోమేశ్వరమ్మ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. క్షతగాత్రులను సైతం చికిత్స నిమిత్తం నంద్యాల కు తరలించారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకొని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

**కుక్కలను నియంత్రించడంలో అధికారుల వైఫల్యం**

బండి ఆత్మకూరు మండలంలో వీధి కుక్కలను నియంత్రించడంలో అధికారులు వైఫల్యం చెందుతున్నారు. బండి ఆత్మకూరు, ఏ కోడూరు ,పార్నపల్లె, సంత జూటూరు గ్రామాలలో వీధి కుక్కలు విజృంభిస్తున్నాయి. ద్విచక్ర వాహనాలలో వెళుతున్న వ్యక్తులను కుక్కలు వెంబడిస్తున్నారు, గాయాల పాలు చేస్తున్నాయి. కుక్కలను గ్రామాలలో నుండి నియంత్రించాలని పలుమార్లు అధికారులకు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఫిర్యాదు చేసినప్పటికీ ఫలితం మాత్రం శూన్యం. ప్రజలు కుక్కకాటులకు గురి అవుతున్న ప్పటికీ, ప్రమాదాల బారిన పడుతున్న సంఘటనలు ప్రత్యక్షంగా కనపడుతున్నప్పటికీ వాటిని నియంత్రించడంలో ఘోరంగా విఫలమవుతున్నారని ఆయా గ్రామాల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సోమవారం పెద్దదేవలాపురం గ్రామం వద్ద ఆటోకు కుక్క అడ్డు రావడంతో, కుక్కను తప్పించబోయి ప్రమాదానికి గురై ఓ మహిళ నిండు ప్రాణం బలైపోయింది. ఈ సంఘటనను దృష్టిలో ఉంచుకొని అయినా అధికారులు కళ్ళు తెరిచి కుక్కలను నియంత్రించడంలో చర్యలు చేపట్టాలని అన్ని గ్రామాల ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## రైస్ మిల్లులో దోపిడీ కేసు: నిందితుడి ఆచూకీ తెలిపిన వారికి బహుమతి

**-15 ఏళ్ల నాటి కేసులో పరారీలో ఉన్న 'పండు ఏ పాలశివ'**

**-సమాచారం ఇవ్వాలని కర్నూలు తాలూకా అర్బన్ పోలీసుల విజ్ఞప్తి**




పల్లె వెలుగు కర్నూలు బ్యూరో రైస్ మిల్లు యజమాని కుటుంబాన్ని కత్తులతో బెదిరించి భారీగా బంగారం, నగదు దోపిడీ చేసిన కేసులో పరారీలో ఉన్న నిందితుడి కోసం గాలిస్తున్నట్లు కర్నూలు తాలూకా అర్బన్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ తెలిపారు. అతని ఆచూకీ తెలిసిన వారు వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

అసలేం జరిగిందంటే:

2011 ఏప్రిల్ 11న తెల్లవారుజామున మామిడాలపాడు పంచాయతీ పరిధిలోని కమలాపార బాయిల్డ్ రైస్ మిల్లు ప్రాంగణంలోకి ఎనిమిది మంది గుర్తుతెలియని దుండగులు ప్రవేశించారు. మిల్లుకు ధాన్యంతో వచ్చిన ఇద్దరు లారీ డ్రైవర్లు, ఇద్దరు క్లీనర్లు, వాచ్‌మన్‌ను కత్తులతో బెదిరించి, లుంగీ ముక్కలతో కాళ్లు చేతులు కట్టేశారు. అనంతరం మిల్లు ఆవరణలోని నివాస గృహంలోకి చొరబడి యజమాని ఎల్లూరు నాగరత్నమయ్య, ఆయన కుటుంబ సభ్యులను బెదిరించారు.

వారి వద్ద ఉన్న ఆభరణాలు లాక్కోవడమే కాకుండా, హాలులో ఉన్న ఇనుప బీరువాను బయటకు లాక్కెళ్లి పగులగొట్టారు. మొత్తం 43 తులాల బంగారం, 2 కిలోల వెండి, రూ. 30,000 నగదు, మూడు సెల్‌ఫోన్లు, ఆరు పట్టుచీరలను అపహరించుకుపోయారు. అప్పట్లో దోపిడీకి గురైన సొత్తు విలువ సుమారు రూ. 7.55 లక్షలుగా అంచనా వేశారు. బాధితుడి ఫిర్యాదు మేరకు తాలూకా అర్బన్ పోలీస్ స్టేషన్‌లో జతీ.చీశే.94/2011 ఖ/ం 395 ూజ కింద కేసు నమోదైంది.

ఏడో నిందితుడి కోసం గాలింపు:

ఈ కేసు దర్యాప్తులో భాగంగా గతంలో ఆరుగురు నిందితులను అరెస్టు చేసి, సొత్తును రికవరీ చేశారు. అనంతరం కోర్టులో ఆ ఆరుగురిపై కేసు కొట్టివేయబడింది. అయితే, ఈ కేసులో ఏడవ ముద్దాయి అయిన గుంటూరు జిల్లా, వడ్లమూడి గ్రామానికి చెందిన పండు ఏ పాలశివ కోర్టుకు హాజరుకాకుండా పరారయ్యాడు. అతనిపై కోర్టులో ్రా=జ చీశే.130/2011 నంబరుతో కేసు పెండింగ్‌లో ఉంది. అతని నివాస ప్రాంతాల్లో గాలించినా ఆచూకీ లభించలేదు.

పరారీలో ఉన్న నిందితుడి వివరాలు:

లి పేరు: పండు ఏ పాలశివ

లి స్వగ్రామం: వడ్లమూడి గ్రామం, చేబ్రోలు మండలం/పరిధి, గుంటూరు జిల్లా

లి కోర్టు కేసు నెం: ్రా=జ చీశే.130/2011

పై నిందితుడి ఆచూకీ తెలిసిన వారు కర్నూలు తాలూకా అర్బన్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సెల్ నెం. 9121101063 కు సమాచారం అందించాలని పోలీసులు కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని స్పష్టం చేశారు.

# ప్రజలతో ప్రత్యక్ష సంభాషణే పరిష్కార మార్గం

**● ఫిర్యాదుల పరిష్కారానికి క్షేత్రస్థాయిలోకి వెళ్లాల్సిందే ● ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 18 అర్జీలు ● నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు**

పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ : కర్నూలు నగర ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకుని, వాటికి సత్వర పరిష్కారం చూపేందుకు ప్రజలతో ప్రత్యక్ష సంభాషణే అత్యంత ప్రభావవంతమైన మార్గమని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు పేర్కొన్నారు. ప్రజల నుంచి వివిధ రూపాల్లో అందుతున్న ఫిర్యాదులను పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో పర్యటించి వాస్తవ పరిస్థితులను పరిశీలించాలని ఆదేశించారు. సోమవారం స్థానిక ఎస్‌బీఐ ఎంప్లాయీస్ నుంచి అందిన ప్రతి అర్జీని సంబంధిత శాఖల అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి, సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని కమిషనర్ సూచించారు. సమస్యల పరిష్కారంలో జాప్యం లేకుండా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి, ప్రజలకు అందుబాటులో ఉండాలని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్.జి.వి. కృష్ణ, ఎస్.ఈ. రమణమూర్తి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ ఎం. రఘు, డిసిపి శబ్నం శాస్తి, ఏసీపీ నాగరాజు, కార్యదర్శి నాగరాజు, మేనేజర్ జునైద్, ఆర్వోలు క్రిస్టోఫర్, వాజిద్ తదితర అధికారులు పాల్గొన్నారు.



కాలనీలోని నగరపాలక సంస్థ సమావేశ భవనంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో మొత్తం 18 అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ప్రజల

# మాలలు ఐక్యమత్యం గా ఉంటే ఏదైనా సాధ్యమే.

**● మాల మహానాడు నంద్యాల జిల్లా నూతన కమిటీకి ప్రత్యేక అభినందనలు. ● మాల మహానాడు రాష్ట్ర గౌరవ అధ్యక్షులు మేకల లింగస్వామి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లం రాజ్ కుమార్.**





పల్లె వెలుగు నంద్యాల రూరల్. భారతదేశ చరిత్రలో పౌరుషానికి మరో పేరే మాలలని మాల మహానాడు రాష్ట్ర గౌరవ అధ్యక్షులు మేకల లింగస్వామి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లం రాజ్ కుమార్ లు అన్నారు. సోమవారం పట్టణంలోని నూనె పల్లె ప్రాంతంలో నూతన మాల మహానాడు జిల్లా కార్యాలయాన్ని వారు ప్రారంభించి, జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. మాల మహానాడు నంద్యాల జిల్లా అధ్యక్షులుగా గుడిపాల వెంకటేశ్వర్లు, జిల్లా ఉపాధ్యక్షులు గా కాసరపు రవి, జిల్లా సెక్రటరీ గా దార ఓబులేసు, జిల్లా జనరల్ సెక్రటరీ కేడం సుబ్బారావు, సిరివెళ్ల మండల అధ్యక్షులు మారబత్తుల జయపాల్, సిరివెళ్ల మండల అధ్యక్షురాలు కేడం రామాదేవి, సిరివెళ్ల మండల సెక్రటరీ ఎద్దుల అశోక్, సిరివెళ్ల మండల జనరల్ సెక్రటరీ కాసరపు సురేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మాలమహానాడు రాష్ట్ర గౌరవ అధ్యక్షులు మేకల లింగస్వామి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లం రాజకుమారులు మాట్లాడుతూ.. జిల్లా నూతన కమిటీకి ప్రత్యేక అభినందనలు తెలుపుతున్నామన్నారు. నూతన కమిటీ సభ్యులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సిద్ధికి కృషి చేయాలన్నారు, మాలల పై జరుగుతున్న దాడులను, దౌర్జన్యాలను ఎండగట్టాలన్నారు. మాల స్త్రీలపై లైంగిక వేధింపులు, అత్యాచారములను అరికట్టడమే మన సంఘము యొక్క ముఖ్య ఉద్దేశం అన్నారు. మాల ప్రజలకు స్వతహాగా ఉన్న భూములను కబ్జా చేసిన వారిని చట్టపరంగా శిక్ష విధింపచేయుటకు కమిటీ పూర్తిస్థాయి మద్దతు ఇస్తుందన్నారు. గ్రామీణ, పట్టణ స్థాయిలో మాల ప్రజలకు స్మశాన ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. మాలలకు చెందిన అసైన్డ్ భూములను సత్వరముగా వారికి హక్కును కల్పించడం కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామన్నారు. వెట్టి కాపురులకు, బెగరులకు ప్రోత్సాహ వేతనమును ఏర్పాటు చేయడం కోసం కృషి చేస్తామన్నారు. మరి ముఖ్యంగా ప్రతి మండల కేంద్రంలో ఒక అంబేద్కర్ భవనం తో, అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు ఈ మాల మహానాడు రాష్ట్ర కమిటీ కృషి చేస్తుందన్నారు. అర్హులైన ప్రతి పేద మాల ప్రజలకు ఇవ్వవలసిన సబ్సిడీ రుణాలు మంజూరు చేయుటకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమం లో మాల మహిళా సేన రాష్ట్ర గౌరవ అధ్యక్షులు రోజక్క, రాష్ట్ర స్మశాన కార్మికుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు తలారి నాగరాజు, దళిత సమతా సైనిక దళ్ జిల్లా అధ్యక్షులు అల్పకొండ ప్రేమ కుమార్, జిల్లా మీడియా కో కన్వీనర్ మేకల వెంకటేశ్వర్లు తదితర మాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## 42వ వార్డ్,శ్రీశ్రీశ్రీ అభయాంజనేయ స్వా మి ఆలయంలో

# ఘనంగా అమావాస్య వేడుకలు

**దాసరి మోహన్,ఆలయకమిటీ అధ్యక్షు లు**

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో కర్నూలు నగరం,42వ వార్డ్,ముజఫర్ న గర్,శ్రీశ్రీశ్రీ అభయాంజనేయ స్వామి ఆల యంలో ఆలయ కమిటీ అధ్యక్షులు దాస రి మోహన్,కమిటీ బృందం వడ్డె ఆంజనే యులు,వి.విజయ్ కుమార్,వి.నరసింహు లు,టి.రామనాగిరెడ్డి,వడ్డె కృష్ణ,వడ్డె చం ద్ర,భజన భక్త బృందం ఆధ్వర్యంలో సోమ వారం ఘనంగా అ మావాస్య వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ పూజారి శేషాచారి ప్రత్యేక పూజల అనం తరం అన్నదానం కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా అధ్యక్షులు దాసరి మోహ న్ మాట్లాడుతూ అమావాస్య సందర్భం గా అన్నదానం కార్యక్రమానికి దాతల స హకారం అభినందనీయం అన్నారు.ఈ నేపథ్యంలో వారికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేశారు.అదే విదంగా ఆలయంలో గత కొన్ని సంవత్సరాలుగా దాతల సహ కారంతో ప్రతి నెల అమావాస్య,ప్రతి సంవ త్సరం శ్రీరామనవమి,హనుమాన్ జయం తి,వార్షికోత్సవం వంటి కార్యక్రమాలు ని ర్వహించడం జరుగుతుందని అన్నారు. కావున పూజ కార్యక్రమాల్లో ప్రజలు,భక్తు లు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చే యాలనీ పిలుపునిచ్చారు.అలాగే సాయం త్రం భజన భక్త బృందంతో భజన కార్యక్ర మం జరిపించారు.ఈ కార్యక్రమంలో భజ న బృందం నాయకులు శేఖర్,41,42వ వార్డ్ ప్రజలు,భజన భక్త బృందం,భక్తులు, మహిళలు పాల్గొన్నారు.



# గ్రామ అభివృద్ధి కి కృషి చేస్తా,,,,,,

**ఎంపిటిసి సభ్యురాలు గొల్ల రాధమ్మ,,,,,,**

నందవరం పల్లె వెలుగు నవంబర్ 9 నందవరం మండల పరిధిలోని పొనకలదిన్నె గ్రామ టిడిపి ఎంపిటిసి కి పోటీ చేసిన తెలుగుదేశం పార్టీ నాయకులు గొల్ల శ్రీరాములు సతీమణి గొల్ల రాధమ్మ వైసిపి అభ్యర్థి పై 156 మెజారిటీ తో విజయం సాధించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తన పై నమ్మకం ఉంచి గెలిపించిన గ్రామ నాయకులకు,కార్యకర్తలకు పేరు పేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఎమ్మెల్యే బివి జయ నాగేశ్వర రెడ్డి మరియు మా గ్రామ సీనియర్ నాయకులు సహకారం తో గ్రామ అభివృద్ధి కి కృషి



చేస్తానని తెలిపారు.

# మండల స్థాయి 12వ సీరతున్నబీ -2026 పోటీ విజేతలకు బహుమతుల ప్రధానోత్సవం






పోరుమామిళ్ల నవంబర్ 9 ( పల్లె వెలుగు): కడప ఇస్లామిక్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో సీరత్ కమిటీ గత సెప్టెంబర్ నెల లో నిర్వహించిన "సీరతున్నబీ-2026 " 12 వ పోటీలలో ప్రతిభ చూపిన వారందరికి బహుమతుల ప్రధానోత్సవం ఆదివారం జిల్లా పరిషత్ ఉర్దూ, పోరుమామిళ్ల ఆవరణలో నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ఖాసీం వల్లి కుమారుడు ముహమ్మద్ మునవ్వర్ మండలంలో ప్రథమస్థానంలో నిలిచి,రెండు వేల రూపాయలు నగదు బహుమతి మరియు ప్రశంసా పత్రం పొందడం జరిగింది. అదేవిధంగా ద్వితీయ స్థానం లో నిలిచిన వారికి పదిహేను వందల రూపాయలు నగదు బహుమతి మరియు ప్రశంసా పత్రం, తృతీయ స్థానం లో నిలిచిన వారికి పన్నెండు వందల రూపాయలు నగదు మరియు ప్రశంసా పత్రం అందించారు. ఈ పోటీలలో పాల్గొన్న ప్రతీ ఒక్కరికి బహుమతి మరియు ప్రశాంసా పత్రాలను కమిటీ సభ్యులు మౌలానా అక్బర్ అలీ సాహెబ్, షేక్ ఇస్ హాక్ అలీ సాహెబ్, మౌలానా మాలిక్, షేక్ మునీర్ గారి చేతుల మీదుగా అందజేయడం జరిగింది.వక్తలు ప్రసంగిస్తూ ప్రవక్త ముహమ్మద్ (స అ సం )గారి ఆదర్శ జీవితం మానవాళికి మార్గదర్శకం, ఆచరణీయం అని, అందరం ముహమ్మద్ ప్రవక్త గారి జీవితం ను ఆదర్శంగా తీసుకోవాలని ప్రభోదించడం జరిగింది. ఈ కార్యక్రమం లో మండల స్థాయిలోని అన్ని పాఠశాలల ముస్లిం విద్యార్థులు, తల్లిదండ్రులు, మదరసా విద్యార్థులు, పుర ప్రముఖులు, ఉపాధ్యాయులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

## యూత్ పార్లమెంట్‌లో సానియాకు ప్రథమ బహుమతి

**రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన శాంతిరామ్ విద్యార్థిని..**

నంద్యాల నవంబర్ 9 పల్లె వెలుగు : మండలంలోని శాంతిరామ్ ఇంజనీరింగ్ కళాశాల



సీఎస్ఈ మూడవ సంవత్సరం విద్యార్థిని ఎస్.కె. సానియా యూత్ పార్లమెంట్--2027 జిల్లా స్థాయి పోటీల్లో ప్రథమ బహుమతి సాధించి రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించారు. ఆమె విజయంపై కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.వి. సుబ్రమణ్యం, విభాగాధిపతి డాక్టర్ ఫరూఖ్ అభినందనలు తెలిపారు.

# ఘనంగా స్వాతి వేడుకలు





బనగానపల్లె , నవంబర్ 9, పల్లెవెలుగు పట్టణంలోని రవ్వలకొండ మీద ఉన్న శ్రీ శ్రీ శ్రీ చెంచులక్ష్మి సమేత పావన నరసింహ స్వామి దేవస్థానంలో స్వాతి వేడుకలు ఘనంగా జరిగాయి ఆదివారం స్వాతి నక్షత్రాన్ని పురస్కరించుకొని దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు బాలిశెట్టి పావన నరసింహమూర్తి ఆధ్వర్యంలో సుప్రభాతం సేవ, తులసీదళాల పూజలు ,అర్చనలు, అభిషేకాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# ఘనంగా దీపావళి వేడుకలు



బనగానపల్లె, నవంబర్ 9, పల్లెవెలుగు మండలంలో దీపావళి వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు ఆదివారం దీపావళి పండుగ సందర్భంగా ప్రజలు టపాసులు పేల్చి, బాణసంచను కాల్చి పండుగను జరుపుకున్నారు. మాజీ ఎమ్మెల్యే కాటసాని నివాసంలో- బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి నివాసంలో బాణాసంచా కాల్చి దీపావళి పండుగను ఘనంగా జరుపుకున్నారు. మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, ఆయన సతీమణి కాటసాని జయమ్మ లు బాణసంచా కాల్చి పండుగ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ చీకటిని తొలగించి వెలుగులు నింపే దీపావళి పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో సరికొత్త ఆశలు, ఆనందాలు, సుఖసంతోషాలు నింపాలన్నారు .చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే ఈ దీపావళి పర్వదినం ప్రతి ఇంటా ఆనందాల వెలుగులు విరజిమ్మాలని,ప్రతి కుటుంబంలో ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు, సిరిసంపదలు వెల్లివిరియాలన్నారు.

## పదో తరగతి పరీక్షలకు సిద్ధం కండి. డీఈఓ జనార్దన్ రెడ్డి.




పల్లె వెలుగు నంద్యాల రూరల్. మార్చి 2027లో జరగనున్న పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు హాజరయ్యే సాధారణ విద్యార్థులు, గతంలో పరీక్షల్లో తప్పిన విద్యార్థులు పరీక్ష ఫీజులు చెల్లించేందుకు షెడ్యూల్ విడుదల చేసినట్లు నంద్యాల జిల్లా విద్యాశాఖాధికారి పి. జనార్దన్ రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. నవంబర్ 11 నుంచి 25వ తేదీ వరకు ఎలాంటి అపరాధ రుసుము లేకుండా ఫీజులు చెల్లించవచ్చని తెలిపారు. నవంబర్ 26 నుంచి డిసెంబర్ 2 వరకు రూ.50, డిసెంబర్ 3 నుంచి 9 వరకు రూ.200, డిసెంబర్ 10 నుంచి 15 వరకు రూ.500 అపరాధ రుసుముతో ఫీజులు చెల్లించేందుకు అవకాశం కల్పించినట్లు పేర్కొన్నారు. అన్ని సబ్జెక్టులకు రెగ్యులర్ విద్యార్థులు రూ.125, మూడు సబ్జెక్టుల వరకు రూ.110 పరీక్ష ఫీజుగా చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. ఒకేషనల్ విద్యార్థులకు అదనంగా రూ.60, వయోపరిమితి సడలింపు కోరే విద్యార్థులకు రూ.300 రుసుము నిర్ణయించినట్లు వెల్లడించారు. పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, విద్యార్థుల వివరాలను సంబంధిత విద్యా సమాచార పోర్టల్‌లో నమోదు చేసి, ప్రభుత్వ పరీక్షల విభాగం అధికారిక వెబ్‌సైట్ ద్వారా మాత్రమే ఫీజులు చెల్లించాలని సూచించారు. నగదు లేదా బ్యాంకు చలానాల ద్వారా చెల్లింపులు స్వీకరించబడవని స్పష్టం చేశారు. ఫీజు చెల్లింపునకు గడువు పొడిగింపు ఉండదని, విద్యార్థులు నిర్ణీత తేదీల్లోగా ఫీజులు చెల్లించేలా ప్రధానోపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖాధికారి జనార్దన్ రెడ్డి కోరారు.

## శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని దర్శించుకున్న నంద్యాల 2 టౌన్ సీఐ సుధాకర్ రెడ్డి.

**ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికిన ఈఓ యం.రామకృష్ణ.**

**ఆశీర్వచన మంటపంలో వేద పండితుల ఆశీర్వాదం.**

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. ప్రముఖ శైవక్షేత్రమైన పాణ్యం మండలం ఎస్.కొత్తూరు గ్రామంలో వెలిసియున్న శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానాన్ని నంద్యాల 2 టౌన్ సీఐ



సుధాకర్ రెడ్డి సోమవారం సందర్శించారు. ఆలయానికి విచ్చేసిన సీఐ సుధాకర్ రెడ్డికి ఆలయ కార్యనిర్వహణాధికారి (ఈఓ) యం.రామకృష్ణ, ప్రధాన అర్చకులు కంపమల్ల నారాయణ శర్మ మరియు అధికార సిబ్బంది ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం సీఐ ఆలయంలో శ్రీ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు ఆయన పేరిట అర్చనలు, అభిషేకములు, విశేష పూజలు జరిపించారు. దర్శనానంతరం ఆలయంలోని ఆశీర్వ మంటపము నందు సీఐ సుధాకర్ రెడ్డికి వేద పండితులు వేద ఆశీర్వచనం అందించారు. ఆలయ ఈఓ మరియు సిబ్బంది ఆయనను శేష వస్త్రములతో, పూలమాలలతో ఘనంగా సత్కరించి, స్వామివారి తీర్థప్రసాదాలను, చిత్రపటమును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, సిబ్బంది మరియు భక్తులు పాల్గొన్నారు.

## వైభవంగా ఉమామహేశ్వరుల పల్లకి సేవ మహోత్సవం

బనగానపల్లె , నవంబర్ 9, పల్లెవెలుగు మండలంలోని ప్రముఖ శైవ క్షేత్రం యాగంటి శ్రీ ఉమామహేశ్వర స్వామి దేవస్థానంలో పల్లకి సేవ మహోత్సవం వైభవంగా జరిగింది. సోమవారం యాగంటి శ్రీ ఉమామహేశ్వర స్వామి దేవస్థానంలో ఉమామహేశ్వరుల ఉత్సవ విగ్రహాలకు శాస్త్రోక్తముగా పల్లకి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామి అమ్మవార్లను పల్లకి లో ఊరేగింపు నిర్వహించారు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి ఉమామహేశ్వరులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమములో ఆలయ కార్యనిర్వణ అధికారి పాండురంగారెడ్డి , ఆలయ చైర్మన్ బండి మౌళీశ్వరరెడ్డి ,పాతపాడు మాజీ సర్పంచ్ బెడదల మహేశ్వర రెడ్డి , సభ్యులు తిరుమలయ్య, భరతుడు, జె.సురేష్, మహేష్ రెడ్డి, భక్తులు, అర్చకులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.









# మురసు తుఫానుతో రాష్ట్రవ్యాప్తంగా 1,302 కి.మీ. మేర దెబ్బతిన్న ఆర్ అండ్ బీ రహదారులు- మంత్రి బీసీ

బనగానపల్లె, నవంబర్ 9, పల్లెవెలుగు మురసు తుఫాను వల్ల రాష్ట్రవ్యాప్తంగా ఆర్ అండ్ బీ శాఖ పరిధిలోని 1,302 కి.మీ. మేర రహదారులు దెబ్బతిన్నాయని రాష్ట్ర రోడ్లు, భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి తెలిపారు. సోమవారం పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముసురు తుఫాను వల్ల దెబ్బతిన్న రోడ్లకు తాత్కాలిక పునరుద్ధరణకు రూ.98.70 కోట్లు, శాశ్వత పునరుద్ధరణకు రూ.772.22 కోట్లు అవసరమని అంచనా వేసినట్లు తెలిపారు. అత్యధికంగా బాపట్ల జిల్లాలో 332 కి.మీ., గుంటూరులో 266 కి.మీ., ఎన్టీఆర్ జిల్లాలో 202 కి.మీ., పశ్చిమగోదావరిలో 122 కి.మీ., పల్నాడులో 93 కి.మీ., ఏలూరులో 75 కి.మీ., తూర్పుగోదావరిలో 68 కి.మీ., నెల్లూరులో 66 కి.మీ., కృష్ణాలో 59 కి.మీ., ప్రకాశం జిల్లాలో 17 కి.మీ. మేర రహదారులు దెబ్బతిన్నాయని తెలిపారు.



రాష్ట్రవ్యాప్తంగా 158 చోట్ల రహదారులు కోతకు గురికాగా, 141 చోట్ల పునరుద్ధరణ పనులు పూర్తయ్యాయని తెలిపారు. 31 చోట్ల రహదారులు కొట్టుకుపోగా, 30 చోట్ల పునరుద్ధరించామని, 60 చోట్ల సీడీ వర్క్స్ దెబ్బతినగా 58 చోట్ల పునరుద్ధరణ పనులు చేపట్టామన్నారు. 207 చోట్ల పడిపోయిన చెట్లను పూర్తిగా తొలగించి రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చేశామని, భారీ వర్షాల కారణంగా 120 చోట్ల ట్రాఫిక్ అంతరాయం ఏర్పడగా 116 చోట్ల సమస్యను పరిష్కరించామని తెలిపారు. అధిక వరద ప్రవాహం కారణంగా తూర్పుగోదావరి, ఏలూరు, ఎన్టీఆర్ జిల్లాల్లోని నాలుగు ప్రాంతాల్లో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడిందన్నారు.

తుఫాను కారణంగా దెబ్బతిన్న రహదారుల తాత్కాలిక పునరుద్ధరణకు రూ.98.70 కోట్లు, శాశ్వత ప్రాతిపదికన పునరుద్ధరణకు రూ.772.22 కోట్లు అవసరమవుతాయని ప్రాథమికంగా అంచనా వేసినట్లు మంత్రి తెలిపారు. మొత్తంగా ఆర్ అండ్ బీ శాఖ పరిధిలోని రహదారుల పునరుద్ధరణకు రూ.870.90 కోట్లు వ్యయం అవుతుందన్నారు.

# కూటమి విజయాన్ని జీర్ణించుకోలేకే అసత్య ప్రచారాలు: పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి

- పాణ్యంలో బనగానపల్లి రాజకీయాలు సాగవు
- ప్రజా తీర్పును గౌరవించాల్సింది పోయి ఎదురుదాడి సరికాదు
- 2029లోనూ కూటమిదే అధికారం: మీడియా సమావేశంలో స్పష్టీకరణ

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో





ప్రజాస్వామ్యబద్ధంగా జరిగిన ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పును ప్రతిపక్షాలు గౌరవించాలని పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి హితవు పలికారు. కూటమి ఘన విజయాన్ని జీర్ణించుకోలేకనే 'గొడ్డలి పార్టీ' నాయకులు నిరాధారమైన అసత్య ప్రచారాలకు దిగుతున్నారని ఆమె తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి మాట్లాడుతూ.. పాణ్యం నియోజకవర్గంలో బనగానపల్లి తరహా కుట్ర రాజకీయాలు నడవవని స్పష్టం చేశారు. ఇక్కడి ప్రజలు ఎల్లప్పుడూ అభివృద్ధి, సంక్షేమానికే పట్టం కడతారని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని తూచా తప్పకుండా నెరవేరుస్తామని, ప్రతిపక్షాలు చేసే రాజకీయ విమర్శలకు తమ అభివృద్ధి పనులతోనే దీటైన సమాధానం చెబుతామని తేల్చిచెప్పారు. కూటమి పాలనపై ప్రజల్లో ఉన్న విశ్వాసాన్ని చూస్తుంటే 2029 ఎన్నికల్లోనూ కూటమి ప్రభుత్వమే తిరిగి అధికారంలోకి రావడం ఖాయమని ఆమె ధీమా వ్యక్తం చేశారు.

ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ కె. పార్వతమ్మతో పాటు పలువురు అర్బన్ వార్డుల కూటమి పార్టీ కార్పొరేటర్లు, వార్డు ఇన్‌ఛార్జులు, ముఖ్య నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తెలుగు గంగ ప్రధాన కాలువకు త్రాగునీరు విడుదల .

రుద్రవరం. పల్లె వెలుగు : రైతులకు ప్రజలకు త్రాగు నీరు అందించాలనే ఉద్దేశంతో వెలుగోడు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నుండి తెలుగు గంగ ప్రధాన కాలువకు నీటిని గంగ అధికారులు ఆదివారం విడుదల చేశారు. గంగ అధికారులు నీటిని వదలడంతో ప్రధాన కాలువతో పాటు బ్లాక్ చానల్లు పిల్ల కాలువలలో నీరు ప్రవహిస్తోంది. 10 రోజులపాటు గంగ ప్రధాన కాలువకు నీటిని వదులుతున్నట్లు గంగ అధికారులు తెలుపుతున్నారు. వర్షాలు సరిగా పడకపోవడంతో





భూగర్భ జలాలు పెరిగి బోరు బావుల్లో నీరు సమృద్ధిగా ఉంటుందని రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

**19 ఉపకాల్వకు గండి. స్పందించిన టీజీపీ చైర్మన్.**

రుద్రవరం మండలంలోని అప్పన్నపల్లి గ్రామ సమీపంలోని 19వ ఉపకాలువకు గండి పడింది. గండిపడిన విషయం తెలుసుకున్న టీజీపీ చైర్మన్ సంజీవ్ కుమార్ రెడ్డి వెంటనే స్పందించి యంత్రాల సహాయంతో గండిని పూడ్చి దిగువ రైతులకు త్రాగునీరు అందేలా చర్యలు తీసుకున్నారు. దీంతో రైతులు ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# నంద్యాల-గాజులపల్లె డబుల్ లైన్ సెక్షన్ ప్రారంభం

మహానంది, పల్లె వెలుగు మహానంది మండలం 15.121 కిలోమీటర్ల డబుల్-లైన్ సెక్షన్‌ను ప్రారంభించడం జరిగిందని గుంటూరు డివిజన్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ సౌత్ కోస్ట్ రైల్వే జి వి ఎస్ భరత్ కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు. ప్రాంతీయ రైలు అనుసంధానానికి, సరుకు రవాణాకు దక్షిణ కోశ రైల్వే గంటకు 100 కిలోమీటర్ల అనుమతించదగిన వేగంతో రైళ్ల రాకపోకలకు అధికారం పొందిందన్నారు. 6 కొత్త లూప్ లైన్లు, 3 కొత్త హై-లెవల్ ప్యాసింజర్ ప్లాట్‌ఫారాలు మౌలిక ఆర్ఎస్ గాజులపల్లె- నంద్యాల మధ్య ఉన్న సదుపాయాలు కల్పించారు. మండలంలోని ఆర్ ఎస్ గాజులపల్లె, నందిపల్లిలో ఆధునిక స్టేషన్ భవనాలు నిర్మించారు. ప్లాట్‌ఫారమ్‌లు సజావుగా మారేందుకు ఒక కొత్త ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ ఏర్పాటు చేశారన్నారు.18 వంతెనలు నిర్మించారు. లైన్ సామర్థ్యాన్ని గణనీయంగా పెంచుతు,రైలు కార్యకలాపాలలో కార్యాచరణ సౌలభ్యాన్ని మెరుగుపరుస్తుంది.నందిపల్లెలో సరుకులను ఎక్కించడానికి,దించడానికి ప్రత్యేకంగా కొత్త ప్లాట్‌ఫారమ్ సౌకర్యం ఏర్పాటు కూడా చేశారు.ఈ కొత్తగా డబుల్ చేసిన సెక్షన్, గుంటూరు--గుంతకల్ డబ్లింగ్ ప్రాజెక్ట్‌లో ముఖ్యమైన మైలురాయిగా నిలోస్తోందన్నారు.



# రెండు జెడ్పీటీసీ, 40 ఎంపీటీసీ స్థానాలను కైవసం చేసుకున్నాం ,,,,,,,

**ఎమ్మెల్యే డాక్టర్ బి.వి. జయ నాగేశ్వర్ రెడ్డి .....**

ఎమ్మిగనూరు పల్లె వెలుగు నవంబర్ 9



ఎమ్మిగనూరు నియోజకవర్గంలో ఇటీవల జరిగిన ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ నేతృత్వంలోని కూటమి అభ్యర్థులు ఘన విజయం సాధించిన నేపథ్యంలో, గెలుపొందిన ఎంపీటీసీ, జెడ్పీటీసీ సభ్యులతో కలసి ఎమ్మెల్యే డాక్టర్ బి.వి. జయనాగేశ్వర్ రెడ్డి పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ బి.వి. జయనాగేశ్వర్ రెడ్డి గారు మాట్లాడుతూ ఎమ్మిగనూరు నియోజకవర్గంలో రెండు జెడ్పీటీసీ స్థానాలతో పాటు 40 ఎంపీటీసీ స్థానాలను చారిత్రాత్మక మెజారిటీలతో కైవసం చేసుకోవడమే కాకుండా, ఎంపీపీ స్థానాలను కూడా కూటమి కైవసం చేసుకుందని తెలిపారు.

గత మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు అందించిన విజయాన్ని గ్రామీణ ప్రాంతాల్లో కూడా పునరావృతం చేస్తూ కూటమి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ప్రజలు తమ మద్దతును ఓట్ల రూపంలో తెలియజేశారని పేర్కొన్నారు. 2024 సాధారణ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి లభించిన మెజారిటీకి సమానంగా ప్రస్తుత ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో కూడా ప్రజలు ఆదరణ చూపించడం ఎంతో సంతోషకరమని అన్నారు. గత 30--40 సంవత్సరాలుగా ఎమ్మిగనూరు మండలంలో ఏకగ్రీవంగా ఎన్నికలు జరిగే పరిస్థితులు ఉన్నప్పటికీ, ఈసారి ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు నిర్వహించి, ఓటర్లు ఎలాంటి ఒత్తిళ్లకు తావులేకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకుని తమ నిర్ణయాన్ని స్పష్టంగా వెల్లడించారని తెలిపారు.

ఈ విజయం కేవలం ప్రారంభం మాత్రమేనని, రాబోయే సర్పంచ్ ఎన్నికల్లోనే కాకుండా 2029 సాధారణ ఎన్నికల్లో కూడా తెలుగుదేశం పార్టీ నేతృత్వంలోని కూటమి అభ్యర్థులు అఖండ మెజారిటీతో విజయం సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎన్నికల్లో విజయం సాధించిన ఎంపీటీసీ, జెడ్పీటీసీ సభ్యులకు ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఎన్నికల ప్రచారంలో కూటమి అభ్యర్థులకు అండగా నిలిచి, విజయానికి కృషి చేసిన కూటమి పార్టీల నాయకులకు, కార్యకర్తలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విజయం సాధించిన ఎంపీటీసీ, జెడ్పీటీసీ సభ్యులు, మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఏఎంసీ చైర్మన్ కురుమల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మిగనూరు బస్ స్టేషన్ లో బస్సులు లేక ప్రయాణికుల అవస్థలు

**బస్సులు లేక నరకయాతన - ఎమ్మిగనూరు బస్ స్టేషన్ లో 3 గంటలుగా బస్సుల కోసం ఎదురుచూస్తున్న వందలాది మంది ప్రయాణికులు**
**71 బస్సులు మాత్రమే రన్నింగ్ లో, 9 బస్సులు స్క్రాప్ అయ్యాయి - డిపో మేనేజర్ మద్దిలేటి నాయుడు వివరణ**
**2024 లో 16 బస్సులు వచ్చాయి, 2025, 2026 లో ఒక్క బస్సు కూడా రాలేదు - 23 కొత్త బస్సులు కావాలని విజయవాడ హెడ్ ఆఫీస్ కు లేఖ**
**125 రెగ్యులర్, 75 అవుట్ సోర్సింగ్ డ్రైవర్లు ఉన్నా ఇంకా 45 మంది డ్రైవర్ల కొరత - వెంటనే బస్సులు, సిబ్బంది ఇవ్వాలని ప్రయాణికుల డిమాండ్**



ఎమ్మిగనూరు పల్లె వెలుగు నవంబర్ 9

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థలో బస్సుల కొరతతో ఎమ్మిగనూరు ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఎమ్మిగనూరు బస్ స్టేషన్, డిపో దగ్గరకు ఉదయం నుంచే వందలాది మంది ప్రయాణికులు చేరుకున్నారు. ఉద్యోగాలకు వెళ్లాల్సిన వారు, పాఠశాలలు, కళాశాలలకు వెళ్లే విద్యార్థులు, ఆస్పత్రులకు వెళ్లే రోగులు, కూలి పనులకు వెళ్లే కార్మికులు అందరూ బస్సుల కోసం గంటల తరబడి ఎదురుచూశారు. దాదాపు 3 గంటలు అయినా తమ గమ్యస్థానాలకు వెళ్లే బస్సులు రావడం లేదని ప్రయాణికులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. వృద్ధులు, మహిళలు, చిన్న పిల్లలతో వచ్చిన తల్లులు ఎండలో నిలబడలేక బస్టాండ్ లోనే కూర్చుండిపోయారు. చేతిలో సంచులు, బ్యాగులతో ఎక్కడ కూర్చోవాలో తెలియక, తాగడానికి నీళ్లు లేక, మరుగుదొడ్డి సౌకర్యం లేక నానా అవస్థలు పడ్డారు. ఎప్పుడో ఒక బస్సు వస్తే దాని కోసం అందరూ ఎగబడ్డారు. సీటు దొరకక చాలా మంది నిలబడే ప్రయాణం చేయాల్సి వచ్చింది. బస్సులు సకాలంలో రాకపోవడంతో చాలా మంది తమ పనులు, పరీక్షలు, ఇంటర్వ్యూలు, వైద్య సేవలు మిస్ అయ్యాయని ప్రయాణికులు వాపోయారు. ప్రైవేటు వాహనాల్లో వెళ్లాలంటే డబ్బులు ఎక్కువ అవుతున్నాయని, పేద ప్రజలకు ఆ భారం భరించలేనిదిగా ఉందని వారు చెప్పారు. ఈ విషయంపై డిపో మేనేజర్ వివరణ కోరగా ఆర్టీసీ డిపో మేనేజర్ మద్దిలేటి నాయుడు వివరణ ఇచ్చారు. ప్రస్తుతం ఎమ్మిగనూరు డిపోలో 71 బస్సులు రన్నింగ్ లో ఉన్నాయని తెలిపారు. 9 బస్సులు స్క్రాప్ అయ్యాయని, అంటే ఇక తిరగలేని బస్సులని స్పష్టం చేశారు. ఎమ్మిగనూరు నుంచి కర్నూలు, గూడూరు, మంత్రాలయం, తుంగభద్ర, ఆదోని, బళ్లారి, కోసిగి, ఉరుకుంద, గోనెగండ్ల, నందవరం, ఐజ, గద్వాల వంటి ప్రాంతాలకు రోజూ వేలాది మంది ప్రయాణిస్తున్నారని, ఈ రద్దీకి ఉన్న బస్సులు సరిపోవడం లేదని అంగీకరించారు. డిపోకు ఇంకా 23 బస్సులు అవసరం ఉన్నాయని, దీని కోసం విజయవాడలోని హెడ్ ఆఫీస్ కు రాసి పంపించామని తెలిపారు. 2024 సంవత్సరంలో 14 ఎక్స్ ప్రెస్ బస్సులు, 2 సూపర్ లగ్జరీ బస్సులు వచ్చాయని, అయితే 2025 సంవత్సరంలో ఏ కొత్త బస్సులు రాలేదని, 2026 సంవత్సరంలో కూడా ఏ కొత్త బస్సులు రాలేదని చెప్పారు. దీంతోనే బస్సుల కొరత ఏర్పడిందని వివరించారు. బస్సుల కొరతతో పాటు దాదాపు అన్ని సెక్షన్ లలో సిబ్బంది కొరత ఉందని డిపో మేనేజర్ మద్దిలేటి నాయుడు వెల్లడించారు. ప్రస్తుతం డిపోలో 125 మంది రెగ్యులర్ డ్రైవర్లు ఉన్నారని, అవుట్ సోర్సింగ్ కింద 75 మంది డ్రైవర్లు పనిచేస్తున్నారని తెలిపారు. అయినా ఇంకా 45 మంది డ్రైవర్ల కొరత ఉందని, డ్రైవర్లు లేకపోవడం వల్ల కూడా కొన్ని సర్వీసులు ఆలస్యం అవుతున్నాయని చెప్పారు. డ్రైవర్లతో పాటు ఇతర సెక్షన్లలో కూడా సిబ్బంది కొరత ఉందని అంగీకరించారు. ఈ కార్యక్రమంలో గ్యారేజ్ ఇంచార్జ్ కె. జనార్దన్ రావు, కంట్రోల్ రూమ్ బి. ఎల్. రాజు పాల్గొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రజా రవాణా అవసరాలకు దాదాపు 20 వేల బస్సులు అవసరం ఉన్నాయని, ప్రభుత్వం వెంటనే కొత్త బస్సులు కేటాయించి, డ్రైవర్ల కొరత తీర్చాలని ప్రయాణికులు డిమాండ్ చేశారు. హెడ్ ఆఫీస్ నుంచి బస్సులు వస్తేనే ఎమ్మిగనూరు ప్రజల కష్టాలు తీరతాయని వారు అన్నారు.

# మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ని సన్మానించిన ఆర్యవైశ్యసంఘము

బనగానపల్లె, నవంబర్ 9,పల్లెవెలుగు బనగానపల్లె పట్టణ వైస్సార్సీపీ కార్యాలయం నందు కోవెలకుంట్ల పట్టణ ఆర్యవైశ్య సంఘం నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి గజమాలతో సత్కరించిన ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కాలువ నాగేశ్వరావు ఈ సందర్భంగా కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ ఆర్యవైశ్యులు అభివృద్ధికి తన సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయి అని అన్నారు ఈ కార్యక్రమంలో కాలువ శివ నాగయ్య, కాలువ సుబ్రహ్మణ్యం,తాళ్లపల్లి జగదీష్, కాలువ జనార్ధన్ ప్రసాద్, పాల్వాది సుబ్రహ్మణ్యం, సముద్రాల రాజేష్,బైసాని సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు



## సమయపాలన లేని రెవెన్యూ కార్యాలయం,,,,,

**సామాన్య ప్రజలకు ఆఫీస్ చుట్టూ తిరిగిన పనులు శూన్యం,,,,,,**

నందవరం పల్లె వెలుగు నవంబర్ 9 ఎమ్మిగనూరు నియోజకవర్గంలో



నందవరం మండలం తాసిల్దార్ కార్యాలయానికి పనుల నిమిత్తం దూర ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు రైతులు అధికారుల కోసం గంటల తరబడి ఎదురు చూడాల్సిన పరిస్థితి ఏర్పడింది సోమవారం మధ్యం 12 గంటలు దాటిన కార్యాలయంలో ఏ ఒక్క అధికారి అందుబాటులో లేకపోవడంతో ఆఫీసులోనే కుర్చీలను ఖాళీగా దర్శనమిచ్చాయి సమయం పాటించని అధికారులపై తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు



## విద్యార్థి దశ నుండి చట్టాల పైన అవగాహన కలిగి ఉండాలి

బనగానపల్లె, నవంబర్ 9, పల్లెవెలుగు విద్యార్థులు విద్యార్థి దశ నుండే చట్టాల పైన అవగాహన కలిగి ఉండాలని సీనియర్ న్యాయవాదులు అజాం హుస్సేన్, మండ్ల




రఘురామిరెడ్డి లు పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని శ్రీ వాసవి పాలిటెక్నికల్ కళాశాల లో నేషనల్ లీగల్ సర్వీస్ అథారిటీ ఆధ్వర్యంలో బనగానపల్లె జూనియర్ సివిల్ జడ్జి ప్రతిమ ఉత్తర్వుల మేరకు లీగల్ సర్వీస్ అథారిటీ ప్రోగ్రాం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల స్థాయిలో మండల లీగల్ సర్వీస్ అథారిటీ ఆధ్వర్యంలో ఉచితంగా న్యాయం పొందేందుకు వీలుందన్నారు. తమ పరిసరాల్లో జరిగే అవాంఛనీయ సంఘటనలు పోలీస్ దృష్టికి తీసుకురావాలన్నారు. మహిళలను ఉదయం 6 నుండి సాయంకాలం 6:00 వరకే విచారించాలని, వృద్ధులను కూడా ఇంటి వద్దకే వచ్చి సంఘటన వివరాలను పోలీసులు సేకరించే అవకాశం చట్టాలు ఉన్నాయన్నారు. పుట్టిన తేదీ ధ్రువీకరణ పత్రం, వివాహాలను రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. వీటి వల్ల రాబోయే తరాల వారికి ఎంతగానోఉపయోగపడతాయన్నారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ రమణారెడ్డి ,జూనియర్ అడ్వకేట్ ముజహీర్. విద్యార్థులు పాల్గొన్నారు

## ఆకాశదీపంతో సకల దేవతలకు ఆహ్వానం





మహానంది, పల్లె వెలుగు మహానంది పుణ్యక్షేత్రంలో సకల దేవతలను ఆహ్వానిస్తూ ఆకాశదీప కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. సోమవారం సాయంత్రం ఆలయ వేద పండితులు రవిశంకర అవధాని పర్యవేక్షకులు నీలకంఠేశ్వర రాజుచే వేద మంత్రాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్తీక మాస ప్రారంభాన్ని పురస్కరించుకుని సకల దేవతలను ఆహ్వానిస్తూ ఆకాశదీపాన్ని వెలిగించి ధ్వజస్తంభం పైకి చేర్చారు.ఆకాశ దీపం నిత్యం వెలుగుతూనే ఉండి సకల దేవతలను ఆహ్వానిస్తుందని వేదపండితులు పేర్కొన్నారు. ఈ దీపం వెలిగించడం ద్వారా లోకానికి శాంతి, సౌభాగ్యం, ఆధ్యాత్మిక చైతన్యం కలుగుతుందన్నారు.

## మహిళ అదృశ్యంపై కేసు నమోదు



మహానంది, పల్లె వెలుగు మహానంది మండలం సీతారామపురం గ్రామానికి చెందిన కంచి లక్ష్మీ ప్రసన్న(36) అనే మహిళ కనిపించడం లేదని తల్లి ఫిర్యాదు చేసినట్లు ఎస్సై ఎల్. శివాంజల్ పేర్కొన్నారు సోమవారం ఆయన వివరాల మేరకు.. గత నెల మార్కాపురం జిల్లా కంభంలో తన భర్త రామాంజనేయులు దగ్గర నుంచి సీతారామపురం గ్రామానికి వచ్చి ఉంటుందన్నారు. ఉదయం 11 గంటలకు ఇంట్లో ఎవరికీ చెప్పకుండా ఆటో ఎక్కి వెళ్ళిపోయిందన్నారు. తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ వివరించారు. ఈమె ఆచూకీ తెలిస్తే 9121101093 నెంబర్ కు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

## ధనిక పేద తేడా లేకుండా అందరికీ సమ న్యాయం అందించడమే లక్ష్యం.



ఎమ్మిగనూరు పల్లె వెలుగు నవంబర్ 09 న్యాయం కోసం న్యాయస్థానానికి వచ్చే ధనికా, పేద అని తారతమ్యం లేకుండా వారికి న్యాయ సేవలు అందించడమే న్యాయశాఖ ముఖ్య లక్షమని ఎమ్మిగనూరు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు జడ్జి పి.హేమ అన్నారు. సోమవారం కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో జాతీయ న్యాయ సేవల దినోత్సవం సందర్భంగా న్యాయవాదులతో కలిసి అవగాహన ర్యాలీ నిర్వహించారు. నేటి సమాజంలో ప్రతి ఒక్కరూ న్యాయవ్యవస్థపై పూర్తిస్థాయిలో అవగాహనలు కలిగి ఉండాలని జడ్జి సూచించారు. అలాగే జాతీయ న్యాయ సేవల దినోత్సవం సందర్భంగా ఎమ్మిగనూరు ప్రభుత్వ బాలికల కళాశాలలో మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు చట్టాలు, వాటి యొక్క ప్రాముఖ్యతలపై వివరించారు. విద్యార్థి దశ నుండే ప్రతి ఒక్కరు చట్టాలు తెలుసుకొని తమకు తెలిసిన విషయాలను ఇతరులకు తెలియజేయాలని న్యాయవాదులు కోరారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు రసీదుల్లా, లింగమూర్తి, మురళీకృష్ణ, లోక్ అదాలత్ క్లర్క్ రమాదేవి, ఇతర న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్లకు కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే ముప్పిడి



కొవ్వూరు, నవంబర్ 09 పల్లె వెలుగు:- నియోజకవర్గంలోని కొవ్వూరు, చాగల్లు, తాళ్లపూడి మండలాల్లో జరిగిన జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో తెలుగుదేశం, జనసేన, బిజెపి అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించిన ఓటర్లందరికీ స్థానిక ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు, ఎన్టీఆర్ భరోసా పింఛన్, సీఎం రిలీఫ్ ఫండ్ తదితర కార్యక్రమాలను చూసి ప్రజలు కూటమికి పట్టం కట్టారన్నారు. లక్షల కోట్ల పెట్టుబడులు రాబట్టడంలో చంద్రబాబు నాయుడు ముందుచూపు అపారమని కొనియాడారు. పట్టిసీమ ఎత్తిపోతల పథకం నిర్మించడం ద్వారా కృష్ణా జిల్లాకు సాగు, తాగునీరు అందించారని గుర్తుచేశారు. ప్రాజెక్టులన్నీ పూర్తి చేస్తారనే నమ్మకం ప్రజల్లో ఉందని, రాష్ట్రంలోని నదులన్నింటినీ అనుసంధానం చేసి ఒక్క చుక్క నీరు కూడా వృధా కాకుండా సముద్రంలో కలవకుండా చూడటమే ఆయన లక్ష్యమని పేర్కొన్నారు. అమరావతిని దేశంలోనే అత్యుత్తమ రాజధానిగా తీర్చిదిద్ది, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం, విదేశీ పెట్టుబడులు రాబట్టడమే ధ్యేయంగా పరిపాలన సాగిస్తున్నారని వివరించారు. ఈ వాస్తవాలు తెలియని కొన్ని రాజకీయ పార్టీలు అమరావతిని భ్రమరావతి అని, పట్టిసీమను ఒట్టిసీమ అని విమర్శించడం విడ్డూరంగా ఉందన్నారు. చంద్రబాబు నాయుడు విజన్ ఉన్న నాయకుడని, ఆయన పాలనలో జరుగుతున్న అభివృద్ధిని చూసే జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులకు ప్రజలు అఖండ విజయాన్ని అందించారని ముప్పిడి వెంకటేశ్వరరావు హర్షం వ్యక్తం చేశారు

## గట్టి పోటీ ఇచ్చిన వైసీపీ అభ్యర్థులకు అభినందనలు



కొవ్వూరు, నవంబర్ 09 పల్లె వెలుగు:- నియోజకవర్గ పరిధిలోని కొవ్వూరు, చాగల్లు, తాళ్లపూడి మండలాలకు చెందిన వైఎస్సార్సీపీ శ్రేణులకు, నాయకులకు, నిస్వార్థ కార్యకర్తలకు ఆ పార్టీ నేతలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గత గురువారం జరిగిన జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో అధికార టీడీపీ అభ్యర్థులకు గట్టి పోటీ ఇచ్చి గెలుపొందిన వైఎస్సార్సీపీ అభ్యర్థులకు అభినందనలు తెలియజేశారు. గతంలో పార్టీ అధికారంలో ఉన్న సమయంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు సైతం అభ్యర్థులు వెనుకాడిన పరిస్థితులు ఉండేవని గుర్తుచేశారు. కానీ ప్రస్తుతం ఎలాంటి సంకోచం లేకుండా ఎన్నికల బరిలో నిలిచి అధికార పార్టీకి ధీటుగా నిలబడటం ఎంతో అభినందనీయం అన్నారు. అభ్యర్థుల విజయానికి అహర్నిశలు శ్రమించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజానగరం నియోజకవర్గ పరిశీలకులు తోట రామకృష్ణ, తూర్పుగోదావరి జిల్లా యాక్టివిటీ కార్యదర్శి వాంబోలు పోసి బాబు, తాళ్లపూడి మండల పట్టణ ఉపాధ్యక్షులు కొసన శివ శంకర్, సీనియర్ నాయకులు బండ్రెడ్డి వెంకటేశ్వరరావు, సత్యనారాయణ, గూడా విజయరాజు, ఇర్లపాటి కిరణ్, మైగాపుల ఆంజనేయులు, గోలి సోమేశ్వరరావు, ఇంటి వీర్రాజు తదితర ముఖ్య నాయకులు, వైఎస్సార్సీపీ కుటుంబ సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## పెద్ద నోట్ల రద్దుకు పదేళ్లు..!!

కొవ్వూరు, నవంబర్ 09పల్లె వెలుగు:- దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన పెద్ద నోట్ల రద్దు నిర్ణయానికి పదేళ్లు పూర్తయ్యాయి. పదేళ్ల క్రితం ఇదే వారం ప్రధాని నరేంద్ర మోదీ పాత ఐదు వందలు, వెయ్యి రూపాయల నోట్లను రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. పాకిస్తాన్, బంగ్లాదేశ్ దేశాల నుంచి భారత నకిలీ కరెన్సీ పెద్ద ఎత్తున ముద్రణ అవుతుందన్న వార్తల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ఈ కఠిన నిర్ణయం తీసుకుంది. ఈ నోట్ల రద్దు ప్రకటనతో సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. రాత్రికి రాత్రే పాత నోట్లు చెల్లకపోవడంతో బ్యాంకులు, ఏటీఎంల ముందు ప్రజలు గంటల తరబడి బారులు తీరారు. చేతిలో నగదు లేక చిరు వ్యాపారులు, కూలీలు రోజుల తరబడి తీవ్ర అగచాట్లు పడ్డారు. అత్యవసర వైద్యం, మందులు, నిత్యావసర వస్తువుల కొనుగోలుకు నగదు కొరత ఏర్పడి ప్రజలు అవస్థలు పడ్డారు. క్యూ లైన్లలో నిలబడి పలువురు ప్రాణాలు కోల్పోయారనే వార్తలు అప్పట్లో కలకలం రేపాయి. అయితే ఈ మరణాలపై అధికారికంగా ఎలాంటి గణాంకాలు అందుబాటులో లేవని కేంద్రం పార్లమెంటులో స్పష్టం చేసింది. పాత నోట్ల స్థానంలో కొత్తగా ఐదు వందలు, రెండు వేల రూపాయల నోట్లను చలామణిలోకి తీసుకువచ్చారు. మరోవైపు దేశంలో డిజిటల్ చెల్లింపులు, యూపీఐ వినియోగం వేగంగా విస్తరించాయి. ఎన్నో చేదు అనుభవాలు, సామాన్యుల కష్టాలతో ముడిపడి ఉన్న నోట్ల రద్దు నిర్ణయానికి పదేళ్లు పూర్తయినా ఆనాటి చేదు జ్ఞాపకాలు ఇంకా ప్రజల మదిలో మెదులుతూనే ఉన్నాయి




## వైభవంగా అయ్యప్ప స్వాములకు అన్నదానం

కొయ్యలగూడెం, నవంబర్ 09 పల్లె వెలుగు:- మండల దీక్షల నేపథ్యంలో స్వాములకు, అయ్యప్ప భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా కొయ్యలగూడెంలో నిత్య అన్నదాన కార్యక్రమాన్ని



నిర్వాహకులు భారీ ఎత్తున ఏర్పాటు చేశారు. స్థానిక ఆలయ ప్రాంగణంలో జరుగుతున్న 46 రోజుల అయ్యప్ప స్వామి మండల దీక్షా అన్నదాన కార్యక్రమంలో భాగంగా బయ్యనగూడెం వాస్తవ్యులు తొంటా శ్రీకాంత్, ఆయన భార్య సత్యవేణి, కుమారులు పూర్ణ సాయి ఫణి, దేవాన్ష్ రాజ్ కుమార్ కుటుంబ సభ్యుల ఆర్థిక సహకారంతో బృహత్తర అన్నదాన కార్యక్రమాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో దిగ్విజయంగా నిర్వహించారు. ఉదయం నుంచి జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమాల అనంతరం ఈ అన్నదాన ప్రక్రియ మొదలైంది. భారీ సంఖ్యలో తరలివచ్చిన భక్తులు, స్థానికులు, అయ్యప్ప స్వాములు పాల్గొని స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారు. భక్తుల రద్దీకి అనుగుణంగా అన్నదాన శిబిరంలో అన్ని రకాల సౌకర్యాలు కల్పించారు. దాతలు ముందుకొచ్చి ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలకు ఆర్థిక తోడ్పాటు అందించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. ప్రాంగణమంతా స్వామియే శరణం అయ్యప్ప నామస్మరణతో మారుమోగింది. ఈ పవిత్ర కార్యక్రమానికి సహకరించిన దాతల కుటుంబ సభ్యులపై ఆ అయ్యప్ప స్వామి ఆశీస్సులు ఎల్లప్పుడూ నిండుగా ఉండాలని నిర్వాహకులు, తోటి స్వాములు ఆకాంక్షించారు

## గ్రామ పంచాయతీ ఎన్నికలకు పటిష్ట ఏర్పాట్లు : కలెక్టర్ కీర్తి చేకూరి

రాజమహేంద్రవరం, నవంబర్ 09 పల్లె వెలుగు:-



జిల్లాలో మూడు దశల్లో జరగనున్న గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణకు అధికారులు పూర్తి స్థాయిలో సన్నద్ధం కావాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కీర్తి చేకూరి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో ఎన్నికల నిర్వహణపై జిల్లా స్థాయి అధికారులతో ఆమె సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల సంఘం నిర్దేశించిన షెడ్యూల్‌కు అనుగుణంగా జిల్లాలో అన్ని ఏర్పాట్లు ముందుగానే పూర్తి చేయాలని సూచించారు. ప్రతి మండలానికి జిల్లా స్థాయి అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించి, రిటర్నింగ్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ పోలింగ్, ఓట్ల లెక్కింపు, ఫలితాల ప్రకటనలో ఎక్కడా జాప్యం జరగకుండా చూడాలన్నారు. ఎన్నికల ప్రక్రియలో ప్రతి దశకు సంబంధించిన విధులను అధికారులకు స్పష్టంగా కేటాయించాలని తెలిపారు. నామినేషన్ల స్వీకరణ, పరిశీలన, అప్పీళ్ల పరిష్కారం, ఉపసంహరణ, తుది జాబితా ప్రకటన నుంచి ఫలితాల ప్రకటన వరకు అన్ని దశలను గడువులోగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఎన్నికల సామగ్రి, పోలింగ్ సిబ్బంది నియామకం, శిక్షణ, పోలింగ్ కేంద్రాల గుర్తింపు, మౌలిక సదుపాయాలు, భద్రతపై ముందస్తు కార్యాచరణ రూపొందించుకోవాలన్నారు. ఉదయం ఏడు గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పోలింగ్, అనంతరం కౌంటింగ్ నిర్వహించి ఫలితాలు ప్రకటించనున్నారు. అవసరమైన చోట మరుసటి రోజుల్లో రీపోలింగ్ చేపడతారు. అనంతరం సర్పంచ్, ఉపసర్పంచ్ పరోక్ష ఎన్నికల ప్రక్రియను కూడా రాష్ట్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం చేపట్టనున్నారు. జిల్లాలో మూడు విడతల్లో ఎన్నికలు నిర్వహించేందుకు రెవెన్యూ డివిజన్ల వారీగా మండలాలను కేటాయించారు. మొదటి విడతలో రాజమహేంద్రవరం రూరల్, కడియం, గోకవరం, చాగల్లు, కొవ్వూరు, తాళ్లపూడి, నిడదవోలు, పెరవలి, ఉండ్రాజవరం మండలాల్లో ఎన్నికలు జరగనున్నాయి. రెండవ విడతలో రాజానగరం, సీతానగరం, కోరుకొండ, గోపాలపురం, దేవరపల్లి, నల్లజర్ల మండలాల్లో ఎన్నికలు నిర్వహిస్తారు. మూడవ విడతలో మండపేట, రాయవరం, కపిలేశ్వరపురం, అనపర్తి, బిక్కవోలు, రంగంపేట మండలాల్లో ఎన్నికలు జరుగుతాయి. ఎన్నికల కోసం జిల్లా వ్యాప్తంగా మొత్తం 4082 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ వై మేఘా స్వరూప్, సబ్ కలెక్టర్ శుభం నోక్వాల్, టూరిజం రీజినల్ డైరెక్టర్ ఎన్ వి వి ఎస్ మూర్తి, జిల్లా పంచాయతీ అధికారి వి శాంతామణి, జిల్లా అభివృద్ధి అధికారి కె రత్నకుమారి, జెడ్పీ సీఈవో ఎం రాజు, డివిజనల్ అభివృద్ధి అధికారులు పి వీణాదేవి, కె శ్రీనివాసరావు, డివిజనల్ పంచాయతీ అధికారి ఎం నాగలత, ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ టి శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఆశీస్సులు తీసుకున్న.. జడ్పీటీసీ టీనా కేర్లిన్ కన్నబాబు, ఎంపీపీ జనపరెడ్డి హిమ శైలు బాబు, ఎంపిటిసిలు

గోకవరం, నవంబర్ 09 పల్లె వెలుగు:- జగ్గంపేట విజయం సాధించిన కన్నబాబు గారి కుమార్తె డాక్టర్





రావులమ్మ నగర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ టినా కేర్లిన్, మండలంలో విజయం సాధించిన కార్యాలయంలో సోమవారం సందడి నెలకొంది. గోకవరం మండలంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో ఘన విజయం సాధించిన తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి పార్టీల నూతన ప్రజాప్రతినిధులు జగ్గంపేట శాసనసభ్యులు, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీ జ్యోతుల నెహ్రూ గారిని మర్యాదపూర్వకంగా కలిసి ఆశీస్సులు తీసుకున్నారు. గోకవరం మండలంలో ఎంపీపీ అభ్యర్థిగా విజయం సాధించిన జనపరెడ్డి హిమ శైలు సుబ్బారావు (కొత్తపల్లి బాబు), జడ్పీటీసీగా టినా కేర్లిన్, మండలంలో విజయం సాధించిన కూటమి పార్టీల ఎంపీటీసీలు ఈ సందర్భంగా ఎమ్మెల్యేను కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ గారు నూతనంగా ఎన్నికైన ఎంపీపీ, జడ్పీటీసీ, ఎంపీటీసీలకు శుభాకాంక్షలు తెలియజేసి ఘనంగా సత్కరించారు. గోకవరం మండల ప్రజలు కూటమికి అందించిన భారీ మద్దతుకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామాల అభివృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారానికి అందరూ కలిసికట్టుగా పనిచేయాలని, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రతి గ్రామానికి, ప్రతి ఇంటికి చేర్చాలని నూతన ప్రజాప్రతినిధులకు సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సృష్టించారు బిజెపి నాయకులు కంబాల శ్రీనివాసరావు, అడపా భరత్, పిల్లా చంటిబాబు, ఉంగరాల రాము, గాజింగం సత్తిబాబు, పోతా బత్తుల శ్రీను, పాలూరి బోసు బాబు, ఉంగరాల గణేష్, ఎస్ బాబు, అర్జున రావు, కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## పంచాయతీ ఎన్నికల గుర్తులు ఖరారు




కొవ్వూరు, నవంబర్ 09 పల్లె వెలుగు:- రాష్ట్రంలో జరగనున్న గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి రాష్ట్ర ఎన్నికల కమిషన్ సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు పోటీ చేసే అభ్యర్థులకు గుర్తులను అధికారికంగా ఖరారు చేసింది. గ్రామ పంచాయతీలకు ఎన్నికలు ఈ నెల ఇరవై ఆరు, ఇరవై తొమ్మిది, అలాగే వచ్చే నెల రెండవ తేదీల్లో జరగనున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా బరిలో నిలిచే సర్పంచి అభ్యర్థుల కోసం ఇరవై ఐదు గుర్తులను, వార్డు సభ్యుల కోసం ఇరవై గుర్తుల చొప్పున కేటాయించారు. వీటికి అదనంగా ఓటర్ల కోసం నోటా ఆప్షన్ కూడా అందుబాటులో ఉండనుంది. ఒకవేళ పోటీ చేసే అభ్యర్థుల సంఖ్య పెరిగితే వారికి తగిన విధంగా కొత్త గుర్తులు కేటాయించనున్నారు. సర్పంచ్ అభ్యర్థులకు కేటాయించిన గుర్తులు: మంచం, కత్తెర, ఉంగరం, బుట్ట, వంకాయ, కప్పు సాసరు, క్యారెట్, తాళం చెవి, గొలుసు, కుర్చీ, బ్యాట్, టెలిఫోన్, బల్ల, మొక్కజొన్న, పలక, ద్రాక్షపళ్లు, తిరగలి, కుండ, అరటిపండు, కొవ్వొత్తులు, నల్లబోర్డు, అనాసపండు, షటిల్, చేతికర్ర, చెంచా. వార్డు సభ్యులకు కేటాయించిన గుర్తులు: ప్రెషర్ కుక్కర్, గౌను, స్టూల్, ఇస్త్రీపెట్టె, పోస్ట్ డబ్బా, గ్యాస్ స్టవ్, బీరువా, ఐస్ క్రీమ్, కెటిల్, కటింగ్ ప్లేయర్, విద్యుత్ స్తంభం, గరాటా, డిష్ యాంటెన్నా, రంపం, కెమెరా, క్యారమ్ బోర్డు, వయోలిన్, బెండకాయ, బెల్టు, కోటు గుర్తులను ఎన్నికల సంఘం కేటాయించడం జరిగింది

## జిల్లాలో అంబరాన్నంటిన దీపావళి సంబరాలు

పోలవరం, నవంబర్ 09 పల్లె వెలుగు:- జిల్లా వ్యాప్తంగా దీపావళి పండుగ



వేడుకలను ప్రజలు ఆదివారం అత్యంత ఘనంగా జరుపుకున్నారు. ముఖ్యంగా జిల్లా కేంద్రమైన రంపచోడవరంలో పండుగ శోభ ఉట్టిపడింది. ఆదివారం వారాంతపు సంత కావడంతో పాటు అదే రోజు దీపావళి పండుగ కూడా రావడంతో పరిసర ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు, యువతతో దుకాణాల వద్ద తీవ్ర రద్దీ నెలకొంది. పండుగ పూట అవసరమైన వస్తువులు, దీపాలు, పూజా సామగ్రి కొనుగోలు చేసేందుకు ప్రజలు మార్కెట్ కు పోటెత్తారు. రంపచోడవరంలోని గాంధీనగరం మైదానంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మందుగుండు సామగ్రి దుకాణాలు కొనుగోలుదారులతో కిక్కిరిసిపోయాయి. యువత, చిన్నారులు ఉత్సాహంగా టపాసులు కొనుగోలు చేశారు. మరోవైపు రంపచోడవరం క్వార్టర్స్ లో నివాసం ఉంటున్న వివిధ శాఖల ఉద్యోగులు తమ కుటుంబ సభ్యులతో కలిసి ఈ వేడుకల్లో ఎంతో ఆనందంగా పాల్గొన్నారు. ఒకరికొకరు దీపావళి శుభాకాంక్షలు తెలుపుకుంటూ, మిఠాయిలు పంచుకుని పండుగను సంతోషంగా జరుపుకున్నారు. రాత్రి వేళ ప్రతి ఇల్లు దీపాల వెలుగులతో దేదీప్యమానంగా వెలిగిపోయింది. కుటుంబ సమేతంగా ఆకాశ దీపాలు ఎగురవేస్తూ, మతాబులు, చిచ్చుబుడ్లు కాలుస్తూ పండుగను ఆస్వాదించారు. చిన్న పిల్లల నుంచి పెద్దల వరకు ప్రతి ఒక్కరూ దీపాల పండుగను ఎంతో ఉత్సాహంగా జరుపుకోవడంతో జిల్లా కేంద్రంలో పండుగ వాతావరణం నెలకొంది

## జిల్లాను ఐటీ హబ్‌గా అభివృద్ధి చేయడమే లక్ష్యం

అమలాపురం, నవంబర్ 09 పల్లె వెలుగు:- జిల్లాలో ఐటీ పరిశ్రమల స్థాపనను ప్రోత్సహించి స్థానిక యువతకు సొంత జిల్లాలోనే ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపడుతున్నట్లు జిల్లా ఐటీ మేనేజర్ మందపాటి వంశీ తెలిపారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ ఆర్ మహేష్ కుమార్ మార్గదర్శకత్వంలో ఈ కార్యక్రమాలను ప్రాధాన్యతతో అమలు చేస్తున్నామన్నారు. సమాచార సాంకేతిక రంగంలో కోనసీమను అగ్రగామిగా నిలిపేందుకు నూతన ఐటీ కంపెనీలు, స్టార్టప్‌ల ఏర్పాటుకు అనుకూల వాతావరణం, మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు.



ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఐటీ ఇన్‌ఫ్రా కనెక్ట్ పోర్టల్ ద్వారా జిల్లావ్యాప్తంగా ఐటీ పరిశ్రమల ఏర్పాటుకు అనువైన వాణిజ్య భవనాలు, స్థలాలు, ఖాళీ భూముల వివరాలను సేకరించి డిజిటలైజ్ చేస్తున్నామని వంశీ తెలిపారు. దీనివల్ల పెట్టుబడిదారులకు అనువైన స్థలాలు, భవనాల వివరాలు ఒకే వేదికపై సులభంగా అందుబాటులోకి వస్తాయన్నారు. తద్వారా పరిశ్రమల స్థాపన వేగవంతం అవుతుందని చెప్పారు. కోనసీమకు చెందిన ఐటీ నిపుణులు, సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లు ఇతర నగరాల్లో పనిచేస్తున్నారని, జిల్లాలో ఐటీ సంస్థలు ఏర్పాటైతే స్థానికంగానే ఉద్యోగ అవకాశాలు లభించి జిల్లా ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఐటీ సంస్థల ఏర్పాటుకు సింగిల్ విండో విధానంలో అనుమతులు సులభతరం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. జిల్లాలో వాణిజ్య భవనాలు, ఖాళీ భూములను లీజుకు లేదా విక్రయించేందుకు ఆసక్తి ఉన్న యజమానులు తమ వివరాలను ఐటీ ఇన్‌ఫ్రా కనెక్ట్ పోర్టల్ (హెచ్ టీ టీ పీ ఎస్ కోలన్ డబుల్ స్లాష్ ఐటీఐఎన్ఎఫ్ఏ డాట్ ఏపీ డాట్ జీఓవీ డాట్ ఐఎన్ స్లాష్ హ్యాష్ స్లాష్ హెచ్ఓఎంఈ స్లాష్ ఎల్ఏఎన్డీఐఎన్జీ) లో నమోదు చేసుకోవాలని సూచించారు. పూర్తి వివరాలు, రిజిస్ట్రేషన్ సందేహాల నివృత్తికి 6309468938 నంబర్లో సంప్రదించాలని జిల్లా ఐటీ మేనేజర్ మందపాటి వంశీ కోరారు

# ఎంపీటీసీ ఎన్నికల్లో బీజేపీ చారిత్రాత్మక విజయం

కంబాల శ్రీనివాసరావు



రాజమహేంద్రవరం, నవంబర్ 09 పల్లె వెలుగు:- తూర్పుగోదావరి, కాకినాడ జిల్లాల్లో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థులు అఖండ విజయాలు సాధించడం ద్వారా కమలం వికాసానికి నాంది పలికారని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కంబాల శ్రీనివాసరావు తెలిపారు. రాజమహేంద్రవరంలోని మంజీరా హోటల్లో ఆదివారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కోరుకొండ, రాజానగరం మండలాల్లో మొత్తం 18 మంది పార్టీ అభ్యర్థులు విజయం సాధించడం పార్టీకి కొత్త ఉత్సాహాన్ని ఇచ్చిందని పేర్కొన్నారు. ఇటీవలి ఎంపీటీసీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులు కలిసికట్టుగా పోరాడి, ప్రజల మద్దతుతో విజయాలను సొంతం చేసుకున్నారని తెలిపారు. విశ్వహిందూ ధర్మ పరిరక్షణ, రామజన్మభూమి ఉద్యమం వంటి అంశాలతో పాటు పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కార్యకర్తలు చేసిన కృషి ఫలించిందని, ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులకు ప్రజలు విశేష ఆదరణ చూపించారని చెప్పారు. ముఖ్యంగా గోకవరం మండలంలో బీజేపీ అభ్యర్థులు సాధించిన విజయాలు ప్రత్యేక గుర్తింపు పొందాయని పేర్కొన్నారు. గోకవరం ఎంపీటీసీ-1 స్థానంలో భారతీయ జనతా పార్టీ అభ్యర్థి దోసపాటి నాగ వెంకటేశ్ 595 ఓట్ల భారీ మెజార్టీతో గెలుపొందడం చారిత్రాత్మక విజయమని అభివర్ణించారు. గతంలో ఈ స్థానంలో కాంగ్రెస్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల మధ్యే ప్రధాన పోటీ ఉండేదని, అటువంటి చోట బీజేపీ అభ్యర్థి విజయం సాధించడం పార్టీ బలాన్ని చాటుతోందన్నారు. ఈ విజయానికి కృషి చేసిన పార్టీ నాయకులు, కార్యకర్తలు, మద్దతుదారులకు కంబాల శ్రీనివాసరావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. స్థానిక సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యతనిస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటామని స్పష్టం చేశారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకునేలా ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు కృషి చేస్తామన్నారు. రానున్న రోజుల్లో పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని మరింత బలోపేతం చేస్తామని, గ్రామస్థాయిలో పార్టీని విస్తరించేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు. పార్టీ నుంచి దూరమైన నాయకులు, కార్యకర్తలను తిరిగి పార్టీలోకి ఆహ్వానించడంతో పాటు కొత్తవారికి కూడా ప్రాధాన్యత ఇస్తామన్నారు. స్థానిక ఎన్నికల్లో వచ్చిన ఫలితాలు పార్టీ శ్రేణులకు మరింత బాధ్యతను పెంచాయని, ఇదే ఉత్సాహంతో రానున్న ఎన్నికల్లోనూ విజయాలు సాధించేందుకు సమష్టిగా పనిచేస్తామని కంబాల శ్రీనివాసరావు వెల్లడించారు. ఈ సమావేశంలో బీజేపీ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

# అంగన్వాడీయే మొదటి బడి

జగ్గంపేట, నవంబర్ 09 పల్లె వెలుగు:- మహిళా, శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో అమలవుతున్న పోషణ్ భీ పఢాయ్ భీ కార్యక్రమంలో భాగంగా జగ్గంపేట ప్రాజెక్ట్ పరిధిలోని జగ్గంపేట, గండేపల్లి మండలాలకు చెందిన 95 మంది అంగన్వాడీ కార్యకర్తలకు రెండు రోజుల పునశ్చరణ శిక్షణ జగ్గంపేట డిగ్రీ కళాశాలలో ప్రారంభమైంది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ దేవరపల్లి చెన్నారావు ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ దేవరపల్లి చెన్నారావు మాట్లాడుతూ విద్య అనేది డిగ్రీ కళాశాలలో మొదలు కాదని, అంగన్వాడీ కేంద్రంలోనే మొదలవుతుందని అన్నారు. అంగన్వాడీ కార్యకర్తలు తల్లి లాంటి వారని, వారు వేసే పునాది బలంగా ఉంటేనే పిల్లలు ఉన్నత విద్యలో రాణిస్తారని తెలిపారు. పోషణతో పాటు ఆటల ద్వారా విద్యను అందిస్తే పిల్లల్లో సృజనాత్మకత పెరుగుతుందని, ఈ శిక్షణను సద్వినియోగం చేసుకుని జగ్గంపేట ప్రాజెక్టును ఆదర్శంగా నిలపాలని పిలుపునిచ్చారు. ఐసీడీఎస్ సీడీపీవో పూర్ణిమ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రం కేవలం పోషణ కేంద్రం కాదని, పిల్లల భవిష్యత్తుకు పునాది వేసే మొదటి బడి అని స్పష్టం చేశారు. సున్నా నుంచి మూడు సంవత్సరాల వయసులో పిల్లల మెదడు ఎనభై ఐదు శాతం అభివృద్ధి చెందుతుందని ఆమె తెలిపారు. ఈ శిక్షణలో నేర్చుకునే బాల్యారంభ విద్య (ఈసీసీఈ), పోషణ్ ట్రాకర్, దివ్యాంగుల సమ్మిళితం వంటి అంశాలను క్షేత్ర స్థాయిలో అమలు చేసి ప్రతి కేంద్రాన్ని మోడల్ ప్రీ స్కూల్ గా తీర్చిదిద్దాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్లు సునీత, కరీమున్నిసా, అమ్మాజీ, బ్లాక్ కో ఆర్డినేటర్ శ్యామల, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు



# సర్పంచ్ అభ్యర్థిగా జామి నాగేశ్వరరావు : ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

జగ్గంపేట, నవంబర్ 09 పల్లె వెలుగు:- రాజపూడి గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కూటమి పార్టీల సర్పంచ్ అభ్యర్థిగా జామి నాగేశ్వరరావు (నాగు)ను శాసనసభ్యులు, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు జ్యోతుల నెహ్రూ ప్రకటించారు. సోమవారం జగ్గంపేట రావులమ్మ నగర్ లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రాజపూడి గ్రామానికి చెందిన తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు, గ్రామ పెద్దలు అధిక సంఖ్యలో ఎమ్మెల్యేను కలిశారు. తమ గ్రామంలో అన్ని వర్గాలు, కులాలు కలిసి ఏకాభిప్రాయంతో జామి నాగేశ్వరరావును సర్పంచ్ అభ్యర్థిగా ప్రతిపాదిస్తున్నామని వివరించారు. గ్రామస్తుల నిర్ణయాన్ని గౌరవిస్తూ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ తక్షణమే ఆయనను రాజపూడి అధికారిక అభ్యర్థిగా ప్రకటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ రాజపూడి గ్రామస్తులంతా ఒక్క మాటపై నిలబడి నాగును ఎన్నుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. నాగు గెలుపుతో గ్రామానికి మంచి రోజులు వస్తాయన్నారు. గ్రామంలో ప్రతి వీధికి సీసీ రోడ్లు, తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం, వీధి దీపాలు, డ్రైనేజీ వ్యవస్థ, పారిశుధ్యం మెరుగుపరిచి అభివృద్ధి పథంలో నడిపిస్తామని హామీ ఇచ్చారు. సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చూస్తామని, రాజపూడిని నియోజకవర్గంలోనే ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామని భరోసా ఇచ్చారు. నూతన సర్పంచ్ అభ్యర్థి జామి నాగేశ్వరరావు (నాగు) మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఏకాభిప్రాయంతో అభ్యర్థిగా ప్రకటించిన గ్రామ పెద్దలు, యువత, మహిళలకు కృతజ్ఞతలు తెలిపారు. తనకు పదవి కంటే గ్రామ సేవే ముఖ్యమని స్పష్టం చేశారు. ఎమ్మెల్యే నెహ్రూ ఆశీస్సులు, కూటమి నాయకుల సహకారంతో గ్రామంలో కక్షలు, విభేదాలు లేకుండా అందరినీ కలుపుకుని పోతానన్నారు. పారదర్శకతతో అభివృద్ధి ఫలాలు ప్రతి ఇంటికి అందేలా పనిచేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాజపూడి గ్రామ తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొని నాగుకు శుభాకాంక్షలు తెలిపారు

## కంబాల శ్రీనివాసరావు సారథ్యంలో తూర్పు

# కాకినాడ జిల్లాల్లో కమల వికాసం

### ఎంపీటీసీ ఎన్నికల్లో చారిత్రాత్మక ఘన విజయం సాధించిన భాజపా



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న.. బీఎల్ఫ-1 కంబాల శ్రీనివాసరావు

గోకవరం, నవంబర్ 09 పల్లె వెలుగు:- తూర్పుగోదావరి, కాకినాడ జిల్లాలో, స్థానిక సంస్థల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థులు అఖండ విజయంతో గెలుపొందడం జరిగిందని, విశ్వహిందూ ధర్మ పరిరక్షణ, రామసేన అధ్యక్షులు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జగ్గంపేట నియోజకవర్గం బీఎల్ఏ-1 కంబాల శ్రీనివాసరావు తెలిపారు. స్థానిక తంటికొండ రోడ్డులోని సీఎండి కార్యాలయం వద్ద ఎంపీటీసీ విజేతలతో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇటీవలే విడుదలైన ఫలితాల్లో తాను మద్దతిచ్చి, ప్రచారం చేసిన గోకవరం కూటమికి చెందిన నాలుగు ఎంపీటీసీ అభ్యర్థులతో పాటు గోకవరం, కోరుకొండ, రాజానగరం మండలాల్లో 18 మంది విజయం సాధించడం జరిగిందని, వెల్లడించారు. ఇందులో ముఖ్యంగా గోకవరం ఎంపీటీసీ-1 భారతీయ జనతా పార్టీ అభ్యర్థిని దోసపాటి నాగ వరలక్ష్మి 595 ఓట్లు మెజారిటీతో గెలిపోంది, చరిత్ర సృష్టించారన్నారు. గత కొన్నేళ్లుగా ఎంపీటీసీ - 1 స్థానంలో కాంగ్రెస్ వైఎస్ఆర్సిపి పార్టీలే గెలుపొందుతూ వచ్చాయని అటువంటి స్థానంలో భారతీయ జనతా పార్టీ అభ్యర్థి గెలుపొందటం చరిత్ర సృష్టించడమే అన్నారు. ఆ స్థానంలో భారతీయ జనతా పార్టీని ఆదరించిన దళితులు, మైనార్టీలు, ఇతర సామాజిక వర్గాలకు ప్రతి ఒక్కరికి కంబాల శ్రీనివాసరావు కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా పంచాయతీ ఎన్నికలకు సంబంధించి అభ్యర్థుల ఎంపికపై రానున్న బీజేపీ నాయకుల సమావేశాలో పార్టీ విధివిధానాలు మరియు భవిష్యత్ కార్యాచరణపై బీజేపీ పెద్దలు నిర్ణయం తీసుకుని జారీ చేస్తారని, వారిచ్చే ఆదేశాల మేరకు అభ్యర్థుల ఎంపికపై మిత్రపక్షాలతో సమావేశం అవుతామని తెలిపారు. రాబోయే రెండు రోజుల్లో పార్టీ పరంగా రెండు కీలక సమావేశాలు జరగనున్నాయని కంబాల శ్రీనివాసరావు తెలిపారు. ఈ సమావేశాల ద్వారా పార్టీ నుండి తదుపరి ఆదేశాలు, మార్గదర్శకాలు అందనున్నాయని చెప్పారు. పార్టీ నుంచి వచ్చే ఆదేశాల మేరకు, నేరుగా పత్రిక సమావేశం ద్వారా గానీ, లేదా వ్యక్తిగతంగా సమాచారాన్ని అందించడం ద్వారా గానీ భవిష్యత్ కార్యాచరణను శ్రేణులకు చేరవేస్తామని స్పష్టం చేశారు. పార్టీ ఏ ఆదేశం ఇస్తే, ఆ ఆదేశాల మేరకే ముందుకు వెళ్తామని, ఎట్టి పరిస్థితుల్లోనూ పార్టీ నిర్ణయమే అంతిమమని ఆయన వెల్లడించారు. పార్టీ పెద్దలు, అధిష్టానం ఏం చెబుతుందో తెలుసుకున్న తర్వాత, స్థానిక పరిస్థితులు మరియు పార్టీ ఆదేశాలను బేరీజు వేసుకుని తదుపరి నిర్ణయం తీసుకుంటామని వెల్లడించారు. గ్రామస్థాయిలో కొందరు నేతల పేర్లు ప్రస్తావిస్తూ వస్తున్న వదంతులపై స్పష్టతనిచ్చారు. ప్రజల్లో ఎటువంటి గందరగోళం సృష్టించవద్దని, పార్టీ అధిష్టానం నుండి అధికారిక ప్రకటన వచ్చే వరకు ఎవరూ అనధికారిక ప్రయత్నాలు చేయవద్దని హెచ్చరించారు. పార్టీ శ్రేణులంతా సమన్వయంతో, క్రమశిక్షణతో వ్యవహరించి, అధిష్టాన ఆదేశాలను తూచా తప్పకుండా పాటించాలని ఆయన పిలుపునిచ్చారు. గెలుపొందిన ఎంపిటిసి అభ్యర్థులకు ఈ సందర్భంగా కంబాల శ్రీనివాసరావు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు, ఎంపీటీసి విజేతలు, రామసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# గోకవరం మండలంలో కూటమి అఖండ విజయం

### -ఎమ్మెల్యే జ్యోతులను కలిసిన నూతన ప్రజాప్రతినిధులు

జగ్గంపేట, నవంబర్ 09పల్లె వెలుగు:- గోకవరం మండల స్థానిక సంస్థల ఎన్నికల్లో ఘన విజయం సాధించిన తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి పార్టీల నూతన ప్రజాప్రతినిధులు సోమవారం జగ్గంపేట రావులమ్మ నగర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శాసనసభ్యులు, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు జ్యోతుల నెహ్రూను మర్యాదపూర్వకంగా కలిసి ఆశీస్సులు తీసుకున్నారు. గోకవరం మండల ఎంపీపీగా ఎన్నికైన జనపరెడ్డి హిమ శైలు సుబ్బారావు (కొత్తపల్లి బాబు), జడ్పీటీసీగా గెలుపొందిన కన్నబాబు కుమార్తె డాక్టర్ టినా కేర్లిన్, ఇతర కూటమి ఎంపీటీసీలు ఈ సందర్భంగా ఎమ్మెల్యేను కలిసిన వారిలో ఉన్నారు. నూతనంగా ఎన్నికైన ఎంపీపీ, జడ్పీటీసీ, ఎంపీటీసీలకు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సత్కరించారు. గోకవరం మండల ప్రజలు కూటమికి అందించిన భారీ మద్దతుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. గ్రామాల అభివృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారానికి అందరూ సమష్టిగా పనిచేస్తూ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని దిశానిర్దేశం చేశారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రతి గ్రామానికి, ప్రతి ఇంటికి చేర్చాలని ప్రజాప్రతినిధులకు సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కంబాల శ్రీనివాసరావు, అడపా భరత్, పిల్లా చంటిబాబు, ఉంగరాల రాము, గాజింగం సత్తిబాబు, పోతా బత్తుల శ్రీను, పాలూరి బోసు బాబు, ఉంగరాల గణేష్, ఎస్ బాబు, అర్జున రావు, తదితర కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# ఆహారపు అలవాట్లతో క్లోమగ్రంథికి ముప్పు



రాజమహేంద్రవరం, నవంబర్ 09 పల్లె వెలుగు:-దినపత్రిక)మారుతున్న జీవనశైలి, ఆహారపు అలవాట్ల కారణంగా క్లోమగ్రంథి వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హైదరాబాద్ యశోద వైద్యశాల ప్రముఖ జీర్ణకోశ వైద్య నిపుణులు శ్రీకాంత్ సూచించారు. రాజమహేంద్రవరంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ క్లోమగ్రంథి వ్యాధులకు సంబంధించిన పలు కీలక అంశాలను వివరించారు. కడుపులో తీవ్రమైన నొప్పి, వాంతులు, కామెర్లు, ఆకస్మికంగా బరువు తగ్గడం, కొత్తగా మధుమేహం రావడం వంటి లక్షణాలను ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్లక్ష్యం చేయవద్దని స్పష్టం చేశారు. కడుపు మంట, పుల్లటి తేన్పులను కేవలం సాధారణ సమస్యగా భావించి సొంత వైద్యం చేసుకోవడం అత్యంత ప్రమాదకరమని ఆయన హెచ్చరించారు. క్లోమగ్రంథి వాపు, కణితి వ్యాధి అనేవి రెండు వేర్వేరు సమస్యలని, వీటి పట్ల ప్రజలు అనవసర భయాలకు గురికావాల్సిన అవసరం లేదన్నారు. పిత్తాశయ రాళ్లు, మద్యపానం, రక్తంలో అధిక కొవ్వు వంటి కారణాలతో క్లోమగ్రంథి వాపు సంభవించవచ్చని తెలిపారు. ప్రతి సమస్యకూ శస్త్రచికిత్స అవసరం లేదని, ఆధునిక అంతర్దర్శిని విధానాలతో ఎలాంటి కోత లేకుండానే మెరుగైన చికిత్స అందించవచ్చని వివరించారు. క్లోమగ్రంథి కణితిని ప్రారంభ దశలోనే గుర్తిస్తే పూర్తి స్థాయి చికిత్సకు అవకాశం ఉంటుందని చెప్పారు. ప్రజలు పొగాకు, మద్యపానానికి పూర్తిగా దూరంగా ఉండటంతో పాటు ఏవైనా అనుమానాస్పద లక్షణాలు కనిపిస్తే ఆలస్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలని శ్రీకాంత్ సూచించారు. ఈ విలేకరుల సమావేశంలో కే. సతీష్, సాయి కిరణ్ తదితరులు పాల్గొన్నారు

# కూటమి పథకాలే అఖండ విజయానికి కారణం

జగ్గంపేట, నవంబర్ 09 పల్లె వెలుగు:- కూటమి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల వల్లే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఘన విజయం సాధ్యమైందని జగ్గంపేట శాసనసభ్యులు, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు జ్యోతుల నెహ్రూ అన్నారు. జగ్గంపేట రావులమ్మ నగర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సోమవారం జగ్గంపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో నూతన ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిశారు.



ఇటీవల జరిగిన ఎన్నికల్లో జనసేన పార్టీ తరపున గండేపల్లి జెడ్పీటీసీ అభ్యర్థిగా పోటీ చేసి గెలుపొందిన మంగిన గని లక్ష్మి శ్రీనివాస్ తో పాటు జగ్గంపేట, గండేపల్లి, కిర్లంపూడి, గోకవరం మండలాల నుండి జనసేన తరపున ఎంపీటీసీలుగా ఘన విజయం సాధించిన విజేతలందరినీ తుమ్మలపల్లి రమేష్ ఎమ్మెల్యే వద్దకు తీసుకువెళ్లారు. విజేతలందరినీ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ పేరుపేరునా పలకరించి, ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ విజయానికి ప్రధాన కారణం కూటమి అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలతో పాటు నేతల ఐక్యత అని స్పష్టం చేశారు. తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా కష్టపడి పనిచేయడం వల్లే కూటమి అభ్యర్థులందరూ అఖండ మెజారిటీతో గెలిచారని కొనియాడారు. ఇదే స్ఫూర్తితో రాబోయే రోజుల్లో గ్రామాల అభివృద్ధికి, ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రజాప్రతినిధులు ముందుండాలని పిలుపునిచ్చారు. బాధ్యతలను సక్రమంగా నిర్వహించి నిజమైన ప్రజా పరిపాలన అందించాలని సూచించారు. గ్రామాల్లో ఏ సమస్య ఉన్నా నేరుగా తన దృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు

# శివయ్య విగ్రహ ప్రతిష్ఠకు ఎమ్మెల్యే నెహ్రూకు ఆహ్వానం



గోకవరం, నవంబర్ 09 పల్లె వెలుగు:- గోకవరం ప్రధాన రహదారిలో ఉన్న పర్వతవర్ధిని సమేత రామలింగేశ్వర స్వామి ఆలయంలో నిర్వహించనున్న పరమేశ్వరుని విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమానికి ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూను నిర్వాహకులు ఆహ్వానించారు. గాజింగం సత్తిబాబు, పాలూరి బోసుబాబు ఆధ్వర్యంలో రాజా విద్యాసంస్థల అధినేత పట్నాల సూర్య ప్రకాశరావు, రమనాగలక్ష్మి దంపతులు, లక్ష్మీ సాయి జ్యువెలర్స్ అధినేత పట్నాల నాగేంద్ర ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికను అందించారు. ఈ సందర్భంగా పట్నాల సూర్య ప్రకాశరావు మాట్లాడుతూ ఆలయంలోని కోనేరు మధ్యలో ర్యాంపు ఏర్పాటు చేసి, తమ తల్లిదండ్రులు పట్నాల పాపారావు, ప్రభావతి జ్ఞాపకార్థం ఈ శివయ్య విగ్రహాన్ని ప్రతిష్ఠిస్తున్నట్లు తెలిపారు. బుధవారం ఉదయం ఎనిమిది గంటలకు హోమం, పది గంటల పద్నాలుగు నిమిషాలకు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ చేతుల మీదుగా విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం జరుగుతుందని వివరించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. హిందువులు ఎంతో పవిత్రంగా భావించే కార్తీక మాసంలో జరుగుతున్న ఈ పరమేశ్వరుని విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో భక్తులందరూ విశేష సంఖ్యలో పాల్గొని శివయ్య అనుగ్రహం పొందాలని పట్నాల సూర్య ప్రకాశరావు, రమనాగలక్ష్మి దంపతులు కోరారు

Printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; M Mahesh Babu RNI No: APTEL/2012/46499Phone No :-9849499960,9059696959 Email id: Palleveluguneews9@gmail.com